నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 28, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం, (సూర్య బ్యూరో): పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులు ఏప్రిల్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 2వ పేజీలో...

## పల్స్ హాస్పిటల్‌లో
# అరుదైన ఆపరేషన్

### 11 ఏళ్ల చిన్నారి కడుపులోంచి వెంట్రుకలు వెలికితీత





2లో...

ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్) : నగరంలోని పల్స్ ఆసుపత్రిలో పదకొండేళ్ల చిన్నారికి అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. బాలిక కడుపులో నెలల తరబడి పేరుకుపోయి సుమారు 25 సెంటీ మీటర్ల పొడవు, 10 సెంటీ మీటర్ల వెడల్పు తో జీర్ణాశయానికి అడ్డుగా ఉన్న వెంట్రుకలను తొలగించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ అన్వర్ తెలపిన మేరకు.. 11 ఏళ్ల అమ్మాయి శరణీ గత కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. పలు ఆసుపత్రులు తిరిగి చికిత్స తీసుకుంటున్నా.. నొప్పి మాత్రం తగ్గడం లేదు. దీంతో ఆ పాప తల్లిదండ్రులు తమ ఆసుపత్రికి రాగా.. తాను క్షుణ్ణంగా పరీక్షించి.. పాప వ్యక్తిగత వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అప్పుడప్పుడు పాప వెంట్రుకలు నోట్లో పెట్టుకుని నమలటం చూశామని చెప్పడంతో.. పరీక్షలు నిర్వహించగా.. జీర్ణకోశంలో అడ్డుందని గుర్తించామన్నారు.



## బిజెపి కార్తకర్త సాయి గణేష్ కుటుంబానికి
# తాండ్ర పరామర్శ

### మా పార్టీ ప్రతీ కార్యకర్త కు అండగా వుంటా : తాండ్ర వినోద్ రావు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) గత అధికార పక్షం రాజకీయ వేధింపులు భరించలేక 2022 ఏప్రిల్ లో ఆత్మహత్య చేసుకున్న బీజేపీ కార్యకర్త సామినేని సాయి గణేష్ (26) కుటుంబాన్ని పార్టీ ఖమ్మం లోక్ సభ నియోజకవర్గ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు బుధవారం పరామర్శించారు. స్థంబాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర్ రావు తదితర నాయకులతో కలిసి వినోద్ రావు ఖమ్మం పట్టణంలోని జూబ్లీపురలో ఉన్న సాయి గణేష్ నివాసానికి వెళ్లారు. 2వ పేజీలో...



- పట్టించుకోని పిఆర్ అధికారులు
- జిల్లా కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్తా జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు జాల శ్రీను యాదవ్

# మద్దులపల్లిలో నాసిరకంగా సిసి రోడ్ల నిర్మాణం

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని మద్దులపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణం నాసిరకంగా కొనసాగుతుందని నాణ్యత కరువైందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాల శ్రీను యాదవ్ ఆరోపించారు. బుధవారం ఆయన మద్దులపల్లి గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్లను పరిశీలించారు. పి ఆర్ ఏ ఈ సిసి రోడ్ల నిర్మాణం వద్ద ఉండకుండా పర్యవేక్షణ చేయకుండా కాంట్రాక్టర్లకు సహకరిస్తున్నారని పదికాలాలపాటు మన్నికగా ఉండాల్సిన సిసి రోడ్ల నిర్మాణంలో స్థానిక వాగుల వద్ద ఉన్న ఇసుక తీసుకొచ్చి సీసీ రోడ్ల లో వాడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పి ఆర్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.



# ఒక్క సారి అవకాశం ఇవ్వండి

- కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా అవకాశమిస్తే జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తా
- ప్రతీ ఒక్క కార్యకర్త అభ్యర్థి లా పని చేయాలి
- ఖమ్మం సీటు బి.జే.పి గెల్చుకుంటుంది
- విలేఖరుల సమావేశంలో బి.జే.పి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

2లో...

## విజయలో ఆవిష్కార్ 2024 పోస్టర్ ఆవిష్కరణ




2లో...

## స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్



4లో...

# పల్స్ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి

వెంటనే తమ సహచర వైద్యుడు డాక్టర్ ఆనంద్ గౌడ్ పాప తల్లిదండ్రులకు పరిస్థితి వివరించి ఆపరేషన్ చేశారు. పాప కడుపులో దాదాపు 25 సెంటీమీటర్లు పొడవు 10 సెంటీమీటర్ల వెడల్పు చొప్పున వెంట్రుకలు చుట్టుకుని ఆహారాన్ని లోనికి పోనీయకుండా.. అడ్డుగా ఉన్న వెంట్రుకలు తొలగించారు. ఇప్పుడు పాప ఆరోగ్యంగా ఉందని.. క్రమేపి కోలుకుంటున్నట్లు వెల్లడించారు. వెంట్రుకలు తినటం అనేది ఒక జబ్బు.. దీనిని ట్రైకోఫేజియా అంటారని డాక్టర్ అన్వర్ తెలిపారు. మానసిక సమస్యల కారణంగా ఈ జబ్బు వస్తుందని ఆయన పేర్కొన్నారు. నెలల తరబడి కడుపులో వెంట్రుకలు పేరుకుపోవడాన్ని ట్రైకోబెజర్ అంటారని వివరించారు.

## బిజెపి కార్యకర్త సాయి గణేష్ కుటుంబానికి తాండ్ర పరామర్శ



మొదటి పేజీ తరువాయి

వారి అమ్మమ్మ సావిత్రమ్మ ని కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఖమ్మం మున్సిపల్ పరిధిలోని 46వ డివిజన్ లో నివసించిన సాయి గణేష్ మీద పెట్టిన దొంగ కేసుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకోవడం, ఈ సంఘటనను సీరియస్ గా తీసుకున్న కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఫోన్ లో పరామర్శించడం తెలిసిందే. "కార్యకర్తలే మా బలగం. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ప్రతి కార్యకర్త మోదీ, అమిత్ షా, కిషన్ రెడ్డి తో సమానమన్నారు. క్యాడర్ ను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నేను భరోసా ఇస్తున్నా," అని వినోద్ రావు చెప్పారు. అంతకుముందు వినోద్ రావు, వారి కుమారుడు వినీత్ స్తంభాద్రి శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. వారికి వేద పండితులు ఆహ్వానం తెలిపి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 7 వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకటేశ్వర రావు, అసెంబ్లీ కన్వీనర్అల్లిక అంజయ్య, అనంత ఉపేందర్, తజనోత్ భద్రం, చావా కిరణ్, భూక్యా శ్యాం రాథోడ్, పిల్లలమర్రి వెంకట్, పాలేపు రాము, శాసనాల సాయి, గోనెల శివ, దార్ల శంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మన ఊరు-మన బడి, ఎస్డీఎఫ్ క్రింద కవర్ గాని 380 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద సౌకర్యాల కల్పనకు మంజూరులు ఇచ్చామన్నారు. ఇందులో 74 ఉన్నత, 306 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇట్టి 380 పాఠశాలల్లో 542 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఆయన అన్నారు. 276 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 78 పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణాలు మంజూరు చేయగా, 19 చోట్ల పనులు పూర్తి కాగా, 29 చోట్ల ప్రగతిలో ఉన్నాయన్నారు. ఎల్ఇడి లైట్లు, గదికి కనీసం రెండు ఫ్యాన్లు ఏర్పాటు ఉండాలన్నారు. టాయిలెట్లు వాడుకలో ఉండి, రన్నింగ్ వాటర్ సదుపాయం ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం బయట వీధి లైట్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేరే వేరే వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెయింటింగ్ అవసరమున్నచోట, చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 23 నాటికి పాఠశాలలు సెలవు దినాలు ప్రారంభమవుతాయని, అప్పుడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండరని, కావున ఏప్రిల్ 15 లోగానే పనులు పూర్తి అయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. విద్యుద్దీకరణకు సంబంధించి, త్రేలాడే వైర్లకు పైపింగ్ చేపట్టి నీట్ గా పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో కేవలం ఎన్నికల వసతులగా కాగా శాశ్వత ప్రాతిపదికన వసతుల కల్పన చేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పిల్లలు పాఠశాలలకు వచ్చినప్పుడు, పాఠశాలల రూపురేఖలు చూసి సంతోషపడుతారని, పిల్లల నమోదులు పెరుగుతాయన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల విధుల ఉత్తర్వులు జారీచేసినట్లు, అట్టి ఉత్తర్వులు, గురువారం లోగా సంబంధిత సిబ్బందికి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏప్రిల్ 1, 2 తేదీల్లో ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రం వద్దే ఎన్నికల విధుల సిబ్బందికి ఫారం-12 పోస్టల్ బ్యాలెట్లు, ఫారం-12ఏ అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయలో ఆవిష్కార్ 2024 పోస్టర్ ఆవిష్కరణ

**కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)..** మండలంలోని తనికెళ్ల గ్రామ సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాలలో వచ్చే నెల 3,4 తేదీలో నిర్వహించబడే నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోసియం, కల్చర్ ఈవెంట్స్ సంబంధించిన ఆవిస్కార్ 2024 స%శీ%వత్సర%శీ% పోస్టర్ ను కళాశాల చైర్మన్,వైస్ చైర్మన్ పొరుపల్లి. ఉషా కిరణ్,విజయలక్ష్మి,డైరెక్టర్స్ లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనిజేషన్ సీఈఓ మానిష్,ఎ్ర.శ్రీకవిత చేతులమీదుగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కళాశాలలో బుధవారం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమలో వారు మాట్లాడుతూ నేషనల్ లెవల్లో నిర్వహించే ఆవిస్కార్ 2024 పోగ్రా%శీ% ను కళాశాల యందు గణంగా నిర్వహించబోతున్నామని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమలో ఉన్న టెక్నికల్ నైపుణ్యాలను ప్రదర్శించుచు కోవచ్చాని,ఈవెంట్స్ విద్యార్థులలో పోటీతత్వాన్ని,కావాల్సిన పరిజ్ఞానాన్ని పెంపొందించుట కొనుటకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.,జాన్ బాబు,పోగ్రామ్ కన్వీనర్ డా. చిన్నయ్య,డా ఆయోష తరుణం,డా శ్రీనివాసరావు, ఫ్యాకల్టీస్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్క సారి అవకాశం ఇవ్వండి



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇవ్వాలని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రావు కోరారు. బుధవారం శ్రీశ్రీ హోటల్ లో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ,నరేంద్ర మోదీ నేతృత్వంలో ఒక సైనికుడిగా పని చేయాలని నాలా ఎంతో మంది భావిస్తున్నారన్నారు. బీజేపీ లో అభ్యర్థి ఎవరైనా అభివృద్ధి పథంలో దేశాన్ని తీసుకోవడమే మా లక్ష్యం అని అన్నారు.నరేంద్ర మోదీ, జేపీ నడ్డ, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నా పై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నేను ఇక్కడి బిడ్డను అని ఖమ్మం జిల్లా సమస్యలు తెలిసిన వాడినని ఇక్కడి మట్టి విలువ సాధకబాధకాలు బాగా తెలుసునని వాటిని పరిష్కరిస్తానని అన్నారు మేధావులతో, విద్యావంతులతో, అనుభవజ్ఞులతో చర్చించి ఖమ్మం జిల్లా నవంన్యల గురించి ఓ అభివృద్ధి పత్రాన్ని (విజన్ డాక్యుమెంట్) తయారుచేస్తున్నామని,అదే మాకు సూచిక, మార్గదర్శి అని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేలకోట్ల నిధులు కేటాయించిందని వాటిని ఇక్కడి ప్రభుత్వాలు తాము చేసిన డెవలప్మెంట్ గా ప్రచారం చేసుకుంటున్నయని విమర్శించారు.ఖమ్మం జిల్లా అభివృద్ధికి 12 వేల కోట్ల రూపాయలు కేంద్రం నిధులు అందించిందనీ, ఖమ్మం చుట్టూ నేషనల్ హై వేస్ భరతమాత హారాన్ని తలపిస్తాయని, వందల కోట్ల రూపాయలు వెచ్చించి కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ లు అభివృద్ధి చేసిందన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పించడం మా అజెండాలో ముఖ్యమైనదని ,మన పిల్లలు చిన్న చిన్న జీతాల కోసం వలస పోవడం బాధాకరమన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని బాగా ప్రోత్సహిస్తామని,కొత్తగూడెం ఎయిర్పోర్ట్ గురించి ఎప్పటినుండో వింటున్నామని,దాన్ని సాకారం చేస్తామన్నారు. అయోధ్య నుండి భద్రాచలం వరకు ఆధ్యాత్మిక కారిడార్ తీసుకుని వస్తామని,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి రావడం ఖాయం అని స్పష్టం చేశారు ఖమ్మం లో కమ్యూనిస్ట్ లకు, కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ లకు అవకాశం ఇచ్చారు. ఈ ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని,నా 30 ఏళ్ల అనుభవంతో అభివృద్ధి చేసి చూపుతానని హామీ ఇచ్చారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం, పార్టీ కోసం ప్రాణాలర్పించిన సాయి గణేష్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా నాకు అవకాశం ఇస్తే ఖమ్మం జిల్లా ప్రాంతం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు.పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ, తాండ్ర వినోద్ రావు కు బీజేపీ టికెట్ ఇచ్చిన తర్వాత కాంగ్రెస్ లో అభ్యర్థి కరువయ్యారన్నారు.ప్రజాసేవకుడు, విద్యావేత్త తాండ్ర వినోద్ రావును బీజేపీ సీటు కేటాయించి ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థి లేకుండా చేసిందన్నారు.బీజేపీ ఖమ్మం జిల్లాలో పూర్తి మెజారిటీతో గెలుస్తుందని బీజేపీ లోని ఆఖరి కార్యకర్త కూడా తాండ్ర వినోద్ రావు విజయం కోసం కృషి చేసి, ఆయన గెలుపులో ప్రత్యేక పాత్ర వహిస్తామన్నారు.జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ,తాండ్ర వినోద్ రావు తెల్లకాగితం లాంటి స్వచ్ఛమైన వ్యక్తి. వారిని అభ్యర్థిగా ప్రకటించడంతో పార్టీలో కొత్త ఉత్సాహం పెల్లుబికుతోందనీ,మంగళవారం ఆయన భారీ ర్యాలీలో - బీజేపీ లో ప్రతి ఒక్కరూ అభ్యర్థి అని మాట్లాడిన మాట ప్రతి కార్యకర్త మదిలో కలకాలం ఉంటుందన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ 400 స్థానాలు గెలుస్తున్నమని అందులో ఖమ్మం సీట్ కూడా ఉందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ విస్మరించింది, ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇబ్బందులకు గురి చేసిందనీ కాంగ్రెస్ కూడా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేస్తామని ఇంతవరకు అమలు చేయలేదనీ విమర్శించారు. పార్లమెంట్ సీట్ కోసం చాలా మంది ప్రయత్నం చేసిన ఆ అవకాశం తాండ్ర వినోద్ రావు కు దక్కిందనుఅంతా కలిసి పని చేసి తాండ్ర వినోద్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తానన్నారు. టీడీపీ, జనసేన పార్టీలో ఎన్డీఏ లో భాగమే కాబట్టి వారి పూర్తి మద్దతు మాకే ఉంటుందన్నారు.



## వైరా రిజర్వాయర్ పూడిక మట్టి సాగు భూముల్లో తోలుటకు సత్వర అనుమతులు మంజూరు చేయాలి

**ఎకరాకు వంద ట్రాక్టర్ ట్రిప్పులు అనుమతి ఇవ్వాలి**

**గత ప్రభుత్వం మీషన్ కాకతీయ లాగా %జీజీ% ఖర్చు ప్రభుత్వం భరించాలి**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి**

వైరాసూర్యమేజర్ న్యూస్: వైరా రిజర్వాయర్ తోపాటు ఇతర చెరువుల నుంచి పూడిక మట్టి సాగు భూముల్లో తోలుటకు సత్వర అనుమతులు మంజూరు చేయాలి అని, ఎకరాకు వంద ట్రాక్టర్ ట్రిప్పులు అనుమతి ఇవ్వాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం వైరా ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం మీషన్ కాకతీయ పేరు తో చెరువులు కుంటలు పూడిక తీసి జేసిబి ఖర్చు ప్రభుత్వం భరించి రైతులు సాగు భూములకు సాంద్రమైన మట్టి తరలింపు జరిగింది అని అన్నారు, నూతన ప్రభుత్వం కూడా జేసిబి ఖర్చు భరించి తక్కువ ఖర్చు తో రైతులు పంట పొలాల్లో చెరువులు కుంటలు నుంచి మట్టి తరలింపు కు సహాయం అందించాలని కోరారు, ఎకరానికి



నలభై, ఏభై ట్రాక్టర్ ట్రిప్పులు కాకుండా వంద ట్రాక్టర్ ట్రిప్పులు కు అవకాశం కల్పించాలని, జిల్లా లో అన్ని చెరువుల్లో నీరు అందుబాటులో లేకుండా పోయింది అని సాంద్రమైన మట్టి తరలింపు కు అవకాశం ఉంది అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, కురగుంట్ల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు,చిత్తారు మురళి, వడ్లమూడి మధు, కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మండల ప్రాథమిక వైద్యాధికారి డా. కిషోర్**



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.... వేసవికాలం దృష్ట్యా ఎండల తీవ్రత పెరగడంతో రానున్న కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. కిషోర్ అన్నారు ఏప్రిల్, మే నెలలో ఎండలు మండుతాయని వడదెబ్బ తగలకుండా ఉండేందుకు వడదెబ్బ లక్షణాలను తెలుసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి వంటి లక్షణాలు కనిపిస్తే వడదెబ్బ నివారణ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొబ్బరి నీళ్లు మజ్జిగ ద్రవపదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలన్నారు. లేత వర్ణం తేలికైన కాటన్ దుస్తులను ధరించాలన్నారు రోజుకు 15 గ్లాసుల నీటిని త్రాగాలని, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలన్నారు. భోజనం మితంగా తినాలని, ఎండ వేళల్లో ఇంటిపట్టునే ఉండాలని బయటకు వెళ్లాలంటే గొడుగు, టోపీ వంటివి తీసుకొని వేసి ఇంట్లో చల్లగా ఉంచుకోవాలన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా కోటి



**కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా**

**యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మార్తి కోటి**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గా మార్తి కోటి ని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం నియామకపు ఉత్తర్వులను అందించారు.ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి మాట్లాడుతూ...మండలం లో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ సత్తా చాటే విధంగా కార్యకర్తలను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. తన పై నమ్మకంతో మండల అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉంటానని అన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలల్లో కి తీసుకెళ్లేలా యూత్ కాంగ్రెస్ కార్యవరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు.పదవి ఇచ్చినందుకు రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని పలువురు నాయకులు అభినందించారు.

## దొడ్డా "దశదిన"ఖర్మకు హాజరైన మాజీ మంత్రి సంభాని





వైరాసూర్యమేజర్ న్యూస్ :ప్రముఖ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డా వెంకటేశ్వరరావు. దశదిన కర్మకు సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన సంభాని చంద్రశేఖర్ హాజరై దొడ్డ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. దొడ్డావెంకటేశ్వరరావు మంచికి మారుపేరుగా నిలిచారని కాంగ్రెస్ పార్టీ నాయకునిగా పనిచేసిన కాలంలో పార్టీలకతీతంగా అందరికీ సహాయం చేసి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపల్ చైర్మెన్ సూతకాని జైపాల్. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు వేముల మాధవరావు. వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ సోందుసాహెబ్. వనమా విశ్వేశ్వరరావు. బోళ్ళ గంగారావు. తాళ్లపల్లి కృష్ణ పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కృష్ణమోహన్. ఎస్ టి యు జిల్లా సంఘం నాయకులు కరామత్ అలీ. సైదా.రాము.కరుణాకర్. యుటిఎఫ్ సంఘ నాయకులు శ్రీనివాస్ రెడ్డి. సుధాకర్ తదితరులు హాజరై దొడ్డాకు శ్రద్ధాంజలి ఘటించారు.

## చెరువుమాదారం అంకమ్మ జాతరలో బోనాల సందడి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండలం లోని చెరువుమాదారం లో శ్రీ అంకమ్మ తల్లి జాతర లో బుధవారం బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది.తొలుత దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలను ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించారు.యువత ఆటా,పాటలతో నృత్యాలతో చేస్తూ సందడి చేశారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి జాతర ను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు రావటంతో గ్రామం సందడిగా మారింది. రాజకీయాలకు అతీతంగా అంకమ్మ జాతర ను ఘనంగా చేపట్టారు. మూడు రోజుల పాటు జరిగే జాతర లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జాతర లో గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ అభివృద్ధి కావాలి...దర్జీ



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) : అనేక రంగాలలో కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరు అభివృద్ధి కావాలని టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ దర్జీ.చెన్నారావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన మార్కపుడి.సుందర్ రావు నూతనంగా ఏర్పాటుచేసుకున్న టెంట్ హౌజ్ ను బుధవారం దర్జీ.చెన్నారావు చేతులమీదగా ప్రారంభించారు.ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంలో మంజూరైన టెంట్ హౌజ్ వ్యాపారం దినదిన అభివృద్ధి కావాలని కోరుతున్నని, ఈసందర్భంగా సుందర్ రావును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రావు,మంగ.చెన్నయ్య,ఫస్టార్ బెంజిమెన్,బాలకృష్ణ,భిక్షం,సైదులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్

సూర్య మేజర్ న్యూస్ : కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నెకల్లు గ్రామానికి చెందిన గింజల నర్సిరెడ్డి-రమాదేవి దంపతుల కూతురు వర్ష- సుచన్ రెడ్డి ల వివాహం ఉషా హరి కన్వెన్షన్ హాల్, ఖమ్మం లో వైభవంగా జరిగింది ఈ వివాహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుం బూరి దయాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, కామేపల్లి పిఏసిఎస్



వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, ఎంపీటీసీ రాం రెడ్డి జగన్నాథరెడ్డి, దమ్మాలపాటి సత్యం చల్ల మల్లయ్య, దేవ%శీ%డ్ల రామకృష్ణ,బావ్ సింగ్ జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలి

*జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్*





**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 27:** స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎఫ్ఎస్టీ, ఎస్-ఎస్టీ, ఎక్సైజ్, వ్యయ నియంత్రణ కమిటీతో ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాల జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలను నియంత్రించ దానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టిలలో సీజ్ అయిన వాటికి వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలన్నారు. చెక్ పోస్టుల్లో అన్ని రకాల వాహనాల తనిఖీలు చేయాలన్నారు. జప్తు సందర్భంలో నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, అదనపు డిసిపి ప్రసాద్ రావు, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువులను ఆశీర్వదించిన మట్టా





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పెనుబల్లి మండలంలో పర్యటించి పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పెనుబల్లి మండలం బయ్యన్న గూడెం గ్రామంలో వివాహ ప్రధానం కార్యక్రమంకి హాజరై నవవధువు త్రివేణిని ఆశీర్వదించారు.బయ్యనగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నాయకల గూడెంలోని వివాహ ప్రధాన కార్యక్రమంలో వధువు రమాదేవిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతు మాధవరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు, కావిటి శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా కస్టమ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**ఖమ్మం(సూర్యబ్యూరో):** ప్రభుత్వం సూచించిన గడువులోగా (సీఎంఆర్) కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ 2023-24 సంవత్సర లక్ష్యాన్ని ప్రభుత్వ సూచించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. లక్ష్యం సాధించని మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో మొత్తం (223) సెంటర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో (152), ఐకెపి ఆధ్వర్యంలో (42) డిసిఎంఎస్ ఆధ్వర్యంలో (30) కేంద్రాలను ఏప్రిల్ 1వ తేదీన ఏర్పాటు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత కేంద్రాలలో మౌలిక వసతులు విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, టార్పాలిన్, ప్యాడి క్లీనర్స్, గన్ని సంచులు, వేయింగ్ మిషన్, తదితర సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వం సూచించిన తేమశాతం మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆకాల వర్షాల కారణంగా పంట ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయకూడదని, సంబంధిత అధికారులను సూచించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు. ప్రతి కేంద్రంలో వ్యవసాయ శాఖ, ఐకెపి, సహకార శాఖ, హార్టికల్చర్, సంబంధిత అధికారులు, బృందంగా ఏర్పడి కొనుగోలు చేయాలని అన్నారు.కొనుగోలు చేయుటలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, డిఎం సివిల్ సప్లై శ్రీలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు బస్టాండులో కూలింగ్ మినరల్ వాటర్ : ప్రారంభించిన మహిళా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి :







**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (26) :** ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి అన్నివేళలా అందుబాటులో మంచినీళ్ల వేసవికాలం దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు కల్లూరు బస్టాండ్ లో ఏర్పాటు చేసిన చల్లని మినరల్ వాటర్ చలి వేంద్రమును బుధవారం సత్తుపల్లి మహిళా డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మూడు నెలల పాటు చల్లని మినరల్ వాటర్ అందించేందుకు ముందుకు వచ్చిన దాత ఆళ్లకుంట నరసింహారావు ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. మూడు నెలలపాటు ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి తన సొంత ఖర్చులతో చల్లని మినరల్ వాటర్ అందించడం అభినందనీయమని , ఆమె అన్నారు. కల్లూరు ప్రాంతవాసులు ఆర్టీసీ ఏ కార్యక్రమం చేపట్టిన తన వంతు దాతృత్వాన్ని చాటుకునేందుకు ముందుంటున్నారని ,ఈ సందర్భంగా ఆమె తెలిపారు. బస్టాండ్ లో ప్రతి సంవత్సరం ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ అందించడానికి, ముందుకు వస్తున్న దాతలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. మూడు నెలల పాటు ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ను అందిస్తున్న దాత ఆలకుంట నరసింహారావు దృశ్యాలవాల తో డిపో మేనేజర్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ చౌదరి, యనుమల రుక్మిణి, రాము, ఉస్మాన్, ధారా రంగ, కిషోర్ దత్తు, దామాల సురేష్, నోటి కృష్ణారెడ్డి, బాల, బొడ్డు ప్రసాదు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన తెలుగుదేశం





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు ఖమ్మం జిల్లా తెలుగు దేశం పార్టీ బుధవారం నాడు సంపూర్ణ మద్దతు తెలిపింది.బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ తదితర సీనియర్ నేతలతో కలిసి వినోద్ రావు టీడీపీ కార్యాలయానికి మర్యాదపూర్వకంగా వెళ్లారు. టిడిపి జిల్లా కార్యదర్శి కేతినేని హరీష్ నేతృత్వంలోని బృందం మిత్రపక్షమైన బీజేపీ బృందానికి స్వాగతం పలికారు. ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పక్షాలైన రెండు పార్టీల కార్యకర్తలు, నేతలు కలిసికట్టుగా పనిచేసి ఖమ్మంలో జయకేతనం ఎగురవేయాలని ఉభయ పార్టీల నేతలు నిశ్చయించారు.

ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి తమ పూర్తి మద్దతు ఉంటుందని టీడీపీ నేతలు తెలిపారు. అదేవిదంగా నగరం లోని శ్రీరామ్ హిల్స్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి సురేష్ ను తాండ్ర వినోద్ రావు మర్యాపూర్వకంగా కలిసి పార్లమెంటు ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు.

# ప్రజలకు అందించిన సేవల ఫలితమే ఎమ్మెల్యే పదవి

**- నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే నాయకునికె ప్రజాదరణ**

**- ప్రజల నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధికి బాటలు వేస్తా**

**-ఆత్మీయ సమ్మేళన సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ ) – ఐదు దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అందించిన సేవల ఫలితంగాలో తనని ఎమ్మెల్యేగా ఎన్నుకొని చట్టసభకు పంపారని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ హమాలీ కాలనిలో గ్రామ పరిధిలో ప్రజలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో కూనంనేని మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకునికి ప్రజాదరణ లభిస్తుందని ఇటీవల జగిరిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయని అన్నారు. అహంకారంతో విర్రవీగే నాయకున్ని, ప్రజా ప్రతినిధిని జనం ఆదరించారని అన్నారు. పేద ప్రజలు, కార్మికులు, కర్షకులకోసమే పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, అధికారం ఉన్నా లేకున్నా యావత్ కమ్యూనిస్టు పార్టీ ప్రజలపక్షమే వహిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా ప్రజాసమస్యలకు పరిస్కారంకోసం అనునిత్యం శ్రమిస్తానని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే విషయంలో అధికారపార్టీపైన పోరాడేందుకు వెనుకాడబోనని పునరుద్ఘాటించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో మునుపెన్నడూలేని విధంగా వందరోజుల్లోనే రూ5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించామని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు కూనంనేనితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎలుక రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.సారయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బంధం నాగయ్య, నాయకులు బాతులా సురేష్, పల్నాటి ప్రశాంత్, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్టోరియల్ అధికారులు ప్రతిపాదనలు వెంటనే పంపించాలి

**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–రాబోయే పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్ స్టేషన్లకు ఎలక్షన్ సామాగ్రి పంపిణీ చేయడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనుకూలమైన రూట్ మ్యాప్ తో సంబంధిత డీఎస్పీలు, సెక్టోరియల్ అధికారులు కోఆర్డినేషన్ తో తయారుచేసి ప్రతిపాదనలు వెంటనే పంపించాలని పినపాక నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పిఓ ప్రతిక్ జైన్ సంబంధిత సెక్టోరియల్ అధికారులు, తాసిల్దారులకు, సిఐ, ఎస్ఐలను ఆదేశించారు. బుధవారం ఐటిడిఏ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి పినపాక నియోజకవర్గం లోని సెక్టరియల్ అధికారులు, తాసిల్దారులు, సిఐ, ఎస్ఐ లకు పినపాక నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్‌లకు కల్పించవలసిన మౌలిక వసతుల గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధిత సెక్టోరియల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సామాగ్రి , సిబ్బందిని చేరవేయడానికి నిర్దిష్టమైన రూట్ మ్యాప్ ను తయారు చేసుకోవాలని, ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు రోజులలో వాటికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని, సెక్టోరియల్ అధికారులు మాత్రం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, ముఖ్యంగా డి.ఎస్.పి పోలీసుల సహకారం తీసుకొని సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన రూట్ మ్యాప్ సంబంధించిన సమస్యలు ఏమైనాఉంటే పరిష్కరించుకోనివాలని ఆయన తెలిపారు. అలాగే పెండింగ్ లో ఉన్న 6, 7, 8, ఓటర్లకు సంబంధించిన పారములు తొందరలో పూర్తి చేయాలని , పారము 12 డి సంబంధించిన ఓటర్ల వివరాలు వికలాంగులు, 85 సంవత్సరాల నిండిన వారికి సంబంధించిన ఫారములు త్వరగా పంపిణీ చేయాలని, తాసిల్దార్ కార్యాలయాలలో పెండింగ్‌లో వారికి సంబంధించిన హారములు ఉంచొద్దని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో టాయిలెట్స్, రాంపులు, వాష్ రూమ్, కరెంటు, సరిపడా ఫర్నిచర్ తప్పనిసరిగా ఉండాలని, అందుకు సంబంధిత సెక్టేరియల్ అధికారులు వారి రూట్‌లోని పోలీస్ స్టేషన్‌లు ఏవైనా అనుకూలంగా లేకపోతే ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌కి సంబంధించిన ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలలు, గురుకులం పాఠశాలలు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. విసికి గైర్హాజరైన సెక్టోరియల్ అధికారులకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఎలక్షన్ డిటీ నాగరాజుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఇల్లందు డిఎస్పీలు , పినపాక నియోజకవర్గం తాసిల్దారులు, సిఐ, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ లను సందర్శించిన అదనపు కలెక్టర్..

అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) –మండల పరిధిలోని అబ్బుగూడెం, మర్రిగూడెం గ్రామాలలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ పర్యటించారు. దీనిలో భాగంగా ఆయన 62, 63,74, పోలింగ్ బూత్ లను సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల నాటికి బూతుల్లో ఓటర్లు ,వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొప్పుల మధుసూదన్ రావు, బిఎల్వోలు తదితరులు ఉన్నారు.



## దశదినకర్మలకు హాజరైన డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని నెల్లిపాక బంజర లో పెదిరెడ్ల బాబురావు దశదినకర్మలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య హాజరై వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గాదే జయ, కమటం నరేష్ ,నెల్లిపాక సహకార సంఘ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు ముత్తినేని శ్రీనివాస్, వేములపల్లి రమేష్, వీరమాచినేని రాజశేఖర్, అక్కిన శ్రీనివాస్, బిక్కసాని సత్యనారాయణ, యువజన నాయకులు పర్వత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి త్రాగు నీరు అందేలా చర్యలు

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)– వేసవికాలంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ ఈఈ , డిఈ లు, పబ్లిక్ హెల్త్ డిఈ లు, ఎంపీడీవోలు, ఎంపీలు, స్పెషల్ ఆఫీసర్లతో త్రాగునీరు, పనుల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనీటి ఎద్దటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రాబోయే మూడు నెలల్లో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలన్నారు. గ్రామంలో గల నీటి వసతులు అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్,మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. బోర్లు, హ్యాండ్, పంపులు మోటార్లు, పైపుల లీకేజీల కు అవసరమైన మరమ్మత్తులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులు ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని అన్ని నీటి సరఫరా ప్రాంతాలను ప్రతిరోజు విధిగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించారు. అవసరం ఉన్న చోట బోర్ వెల్స్ అద్దె ప్రతిపాదికన ఏర్పాటు చేయాలన్నారు. మిషన్ భగీరథ నీరు బల్క్ సప్లై సరిపోనియెడల సప్లై పెంచాలని మిషన్ భగీరథ అధికారులను ఆమె ఆదేశించారు. ఎస్‌డిఎఫ్‌లో ప్రతిపాదించిన పనులను పురోగతిలో ఉన్నవి పూర్తి అయినవి,పూర్తి కావలసినవి, పట్టిక ద్వారా వివరాలను నమోదు చేసి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా అన్ని మండలాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తానని ఎటువంటి పొరపాట్లు లేకుండా ముందుగానే త్రాగునీటి సరఫరా పై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులకు ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విద్యా చందన, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 320 ఈ డిస్టిక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గవర్నర్ సిహెచ్ శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు లైన్స్ క్లబ్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం 29 కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకొచ్చారని తెలిపారు. దీనిలో భాగంగా లైన్స్ క్లబ్ నెంబర్ నల్లగట్ల సత్య ప్రకాష్ మూడు కార్యక్రమాలు నిర్వహించాలని స్పాన్సర్ షిప్ లో భాగంగా శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో 12 మంది వృద్ధులకు దుప్పట్లు, పదిమంది మహిళలకు చీరలు, పంచాయతీలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు ఎంపీపీ ముత్తినే సుజాత చేతుల మీదుగా అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ ప్రెసిడెంట్ హరిబాబు, రీజినల్ ప్రెసిడెంట్ గబ్బెట రాజన్న, జోనల్ ప్రెసిడెంట్ వెంకటకృష్ణ, లైన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ప్రెసిడెంట్ అండ్ సెక్రటరీ పూర్ణచందర్రావు, మీరా హుస్సేన్, తారా ప్రసాద్ అడబాల నాగేశ్వరరావు, గాజులు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో జగ్గారం, నెల్లిపాక బంజర్, అశ్వాపురం గ్రామాలలో వివిధ కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. దీనిలో భాగంగా జగ్గారంలో వడ్లకొండ శ్రీను వాణి దంపతుల కుమార్తె ఊర్మిళ ప్రధానం వేడుకల్లో పాల్గొని, అదే గ్రామంలో కంసాని చలపతిరావు నాగమణి దంపతుల కుమారుడు కాబోయే వరుడు వెంకటేష్ ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసారు. అనంతరం నెల్లిపాక బంజర గ్రామంలో పెద్దిరెడ్డిల బాబురావు దశదినకర్మలకు హాజరై వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత ఎంపీటీసీ గాదె జయ, జిల్లా మండల కో ఆప్షన్లు ఎండి షరీఫుద్దీన్, ఎస్కే ఖదీర్, నాయకులు వీరమాచినేని రాజశేఖర్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీనివాస్, ఓరుగంటి రమేష్, యువజన నాయకులు పర్వత నరేష్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి డ్రైవర్లు ఆర్థిక సహాయం



బూర్గంపాడు, సూర్య(మేజర్‌న్యూస్)– మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన బిల్లా రాంబాబు మృతి చెందాడు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు మొదటి పాప సరిష్మ 9వ తరగతి, రెండవ పాప హరిణి 6వ తరగతి చదువుతున్నారు. చాలా నిరుపేద కుటుంబం అయినప్పటికీ దేవుడిచ్చిన కాళ్లు,రెక్కలను ఆయుదంగా మలుచుకొని లారీడ్రైవర్ గా జీవనోపాధి సాగిస్తూ భార్య,పిల్లల ఆలనా పాలన చూసుకునేవాడు. విధి ఈ కుటుంబాన్ని ఉరితాడు రూపంలో చిన్నాభిన్నం చేసింది. కొంతకాలంగా కుటుంబంలో తరచుగా భార్య భర్తల మధ్య గొడవలు రావడం సహించలేక బలవన్మరణానికి పాల్పడి అనంత లోకానికి వెళ్లిపోయాడు. ఈ మరణ వార్త తెలుసుకున్న లారీ డ్రైవర్లు చేయి చేయి కలిపి వారికి వచ్చే నెల వారి జీతంలో నుంచి కొంత మొత్తాన్ని కూడబెట్టి రూ 25 వేల ను మృతుని కుమార్తెకు ఆర్థికంగా సహాయం చేసి డ్రైవర్ల ఐక్యతను చాటారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ప్రసిద్ధి వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం సుప్రభాత సేవ, ఆరాధన, బాల బోగనివేదన, తీర్థ ప్రసాద గోష్టి, చతుర స్థానార్చన, నిత్యహవనము, మూలమంత్ర హోమములు, పారాయణాధులు, నిత్య పూర్ణాహుతి, బలి హరణము, మహా నివేదన, ఉంజల సేవ, దీపోత్సవం, నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుదర్శన జన్మ నక్షత్రం చిత్తా నక్షత్రాన్ని పురస్కరించుకొని సుదర్శన హోమాన్ని ఆలయ యజ్ఞాచార్యులు ప్రతాపురం గిరిధరాచార్యులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో ఆవు నెయ్యి, సమిధులను హోమంలో వేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పోదెం



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్ పోదెం వీరయ్య బుధవారం దుమ్ముగూడెం మండలం లో పర్యటించారు. ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురైన, అనారోగ్యంతో బాధపడుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు డింగి సందీప్ రెడ్డిని లక్ష్మినగరం లో వారి ఇంటి వద్ద పరామర్శించారు. అనంతరం, పెద్ద కమలాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వర్ష చంటి వివాహం వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు, డివిజన్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలక వెంకటరమణారెడ్డి, నటరాజ్ స్వామి,కనుబుద్ది దేవా,తోటమల్ల సుధాకర్,వసూరెడ్డి సాంబశివరావు, కొలపూడి వరుణ్, ఎంపీటీసీ సభ్యులు తెల్లం భీమరాజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి చంటి వర్ష చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు శ్రీరామనవమి ఏర్పాట్లపై డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం

-సమగ్ర సమాచారంతో అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి.

-భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు.



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)– ఏప్రిల్ 17, 18న నిర్వహించబోయే భద్రాద్రి రామయ్య కళ్యాణం, పట్టాభిషేకం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై గురువారం ఉదయం 11 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం , పట్టాభిషేకం మహోత్సవములకు ఇతర రాష్ట్రాలనుండి భద్రాద్రి రాములోరి కళ్యాణం తిలకించడానికి రానున్న భక్తులకు అన్ని వసతులతో కూడిన సౌకర్యాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు. కనుక అధికారులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవము పనుల పురోగతికి సంబంధించిన సమగ్ర సమాచారము తో సంబంధిత అన్ని శాఖల అధికారులు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.ద

## కానిస్టేబుల్ లను అభినందించిన డిఎస్పి



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్)– ఉత్తమంగా విధులు నిర్వహించిన మణుగూరు టిఎస్పి కానిస్టేబుల్ వినయ్, కానిస్టేబుల్ సనైకు, డిఎస్పి రవీందర్ రెడ్డి, సీఐ సతీష్ కుమార్, అభినందించారు. మణుగూరు కొండాయిగూడెం లో హోలీ పండుగ నేపథ్యంలో గోదావరి ప్రాంతంలో నదిలో స్నానానికి దిగి మునిగిపోతున్న ముగ్గురు వ్యక్తులను ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కాపాడిన సంఘటనలో టి ఎస్ ఎస్ పి కానిస్టేబుల్ వినయ్ తో పాటు లోకల్ పోలీస్ సనైకు డిఎస్పి రవీందర్ రెడ్డి క్యాష్ రివార్డ్ అందజేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మెచ్చా..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలో అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పెంట్లం పంచాయితీ కంపగూడెం గ్రామంలోని కొర్సా రాములు, విజయ దంపతుల కుమార్తె సరిత వివాహ వేడుకల్లో పాల్గొని వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, మామిళ్ళపల్లి లక్ష్మణరావు, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.



# పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

**-నిరుద్యోగులపై ఆర్థిక భారం మోపడం సరైనది కాదు.**
**-ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్.**




గుండాల,సూర్య (మేజర్ న్యూస్)– టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతుందని ప్రభుత్వం తక్షణమే టెట్ పరీక్ష ఫీజులు తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఒక పేపర్ రాస్తే రూ 200, రెండు పేపర్లు రాస్తే రూ 300 ఉండేది కానీ ఇప్పుడు, ఒక పేపర్ రాస్తే రూ 1000 రెండు పేపర్లు రాస్తే రూ 2000 ఫీజు పెట్టడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షల ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఎన్నికల హామీలకు విరుద్ధంగా టెట్ పరీక్షకు అధిక ఫీజు పెట్టడం సరికాదన్నారు. లక్షలాదిమంది నిరుద్యోగులు టెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్నారని ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధిక ఫీజులు కట్టి ,కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు ఆర్థిక భారంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పాత ఫీజులు తీసుకోవాలని అదేవిధంగా పరీక్ష సెంటర్లు కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య పెంచాలని , దీనివల్ల నిరుద్యోగులపట్ల ప్రయాణ భారం తగ్గుతుందని , కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని సూచించారు.

## గొత్తి కోయ గ్రామంలో శ్రీమంతాలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని వలస ఆదివాసీల గొత్తి కోయ బాటన్న నగర్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా తల్లులకు పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలలో కనిపించే పోషకాహార లోప నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డాక్టర్ కార్తీక్, ఐసిడిఎస్ సిడిపిఓ మంగతార , సూపర్వైజర్లు స్వరాజ్యం, ఖాళిదా బేగం, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మాలమహానాడు

**- నిరుపేద రోగికి వితరణ చాటడం అభినందనీయం...**
**- డిప్యూటీ తహసీల్దార్, బీరవెల్లి భరణి బాబు**





చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన రాము (యేసు)కు పక్షవాతం సోకి బ్రెయిన్ లో బ్లడ్ ప్లాట్ కావడంతో మాట పడిపోయి వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని నిరుపేద కొంగూరి పద్మకి మానవత్వం చాటి ఆర్థిక వితరణ అందజేసిన జాతీయ మాల మహానాడు నాయకులు పలువురికి ఆదర్శమని డిప్యూటీ తహసిల్దార్ బీరవెల్లి భరణిబాబు అన్నారు. మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన కొంగూరి పద్మకు ఐబీపీ కారణంగా ఇటీవల బ్రెయిన్‌లో బ్లడ్‌ప్లాట్ అయ్యి మాట పడిపోవడంతో పలు నగరాలలో చికిత్స చేయించవలసిన పరిస్థితులలో లక్షలాది రూపాయలు అవసరమైన నేపథ్యంలో, నిరుపేద కుటుంబానికి చెందిన బాధితురాలు వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతుంది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మండలంలోని జాతీయ మాల మహానాడు నాయకులు మానవతా హృదయంతో స్పందించి మాల మహానాడు గ్రూపులో ప్రచారం చేయడంతో మాల మహానాడు దాతలు తమకు తోచిన విధంగాఆర్థిక సహాయం అందించారు. అట్టి సహాయాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేయడానికి మండల కేంద్రంలోని చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో 15,500 రూపాయలను బాధితురాలు భర్త అయిన కొంగురు రాముకు డిప్యూటీ తహసిల్దార్, సహాయ కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకోలేనిపరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న బాధిత కుటుంబానికి తమకు తోచిన సహాయం అందించాలనే ఉద్దేశంతో మానవత్వంతో స్పందించి మాల మహానాడు కార్యకర్తలు నాయకులు స్పందించి రూ. 15,500 లు అందించడం అభినందనీయమన్నారు. మేమున్నాం సహాయ కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ మండలంలో గత కొన్ని ఏళ్లుగా అనేక ఇబ్బందులతో గురవుతున్న పేదవారికి వివిధ రూపాల్లో మేమున్నాం సహాయ కమిటీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, బాధిత కుటుంబానికి తమ వంతుగా కొంత ఆర్థిక సహాయం అందజేశామని, బాధితుడికి ఆర్థిక చేయూతనందించాలనే ఆలోచనతో మండల మాల మహానాడు నాయకులు స్పందించి తమకు తోచిన మొత్తంలో ఆర్థిక సహాయం అందజేయడం హర్షనీయమన్నారు. మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి తోటమల్ల రమణమూర్తి, మండల గౌరవ అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్, మండల అధ్యక్షులు రుంజా రాజా, సీనియర్ పాత్రికేయులు దొడ్డ ప్రభుదాస్, సీనియర్ నాయకులు తోటమల్ల వరప్రసాద్, సిపిఐ ఎం.ఎల్ ప్రజాపందా జిల్లా నాయకులు కొండా చరణ్, ఇప్ప ప్రభుదాస్, ఇల్లంగి ఆశీర్వాదం, కొంగూరి సత్యనారాయణ, మేమున్నాం సహాయ కమిటీ సభ్యులు దొడ్డి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వేతన సవరణలో కార్మికులకు తీవ్ర అన్యాయం



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – వివిధ రకాల కార్మికులకు కనిస వేతనాలు సవరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన నోటిఫికేషన్‌లో తక్కువ వేతనాలు ప్రభుత్వం ప్రతిపాదించడం కార్మికులకు తీవ్ర అన్యాయమేనని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం కనీస వేతనాలు నిర్ణయించాలని, మండలంలో నర్సరీలలో, పెట్రోల్‌బంకులు, విద్యాసంస్థలు, షాపులలో పనిచేసే కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచి జీవో విడుదల చేయాలని కోరుతూ కరపత్ర ప్రచారం చేస్తూ సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పాత జీవోలకు మూల వేతనానికి వీడిఏ పాయింట్లు కలిపి చాలిచాలని వేతనం ప్రతిపాదించారని ఇప్పటికే కార్మికులు ఈ వేతనాలు పొందుతున్నారని కొత్తగా ప్రభుత్వం పెంచి ప్రతిపాదించినది ఏమీ లేదన్నారు. వీటిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ప్రతి కార్మికుడు వ్యక్తిగతంగా దరఖాస్తులు జిల్లా కార్మిక శాఖ అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు ఏసు, రాంబాబు, రవి, దుర్గప్రసాద్, జ్యోతి, కోటి, చెన్నారావు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విఘ్నేశ్వర స్వామి ప్రతిష్ఠా వేడుకలు

**- భక్తులకు అన్నదానం**



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రం అశ్వారావుపేట సమీప ఎఎస్ఆర్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సంకటహర విఘ్నేశ్వరస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. బుధవారం తెల్లవారుజాము నుండి యాగశాలలో పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. కాఆ ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. కాగా ఆలయ కమిటీ మెచ్చాను శాలువాతో సత్కరించింది.

# ఎమ్మెల్యే జారెకు ధన్యవాదాలు తెలిపిన విద్యావలెంటీర్‌లు



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** విద్యావలెంటీర్‌లకు వేతన బకాయి చెల్లించే విధంగా కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను మండలంలో విద్యా వలెంటీర్‌లు మంగళవారం కలుసుకొని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యావెలంటీర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటీర్లుగా పనిచేసినటువంటి 700 మందికి 2019–20 సంవత్సరంలో కరోనా కారణంగా జనవరి, ఫిబ్రవరి, మార్చ్ మూడు నెలల పెండింగ్ శాలరీ ఇవ్వలేదన్నారు. ఈ మూడు సంవత్సరాలలో మేము పలుమార్లు పెండింగ్ శాలరీ కోసం అధికారులను కలిసినా ఫలితం లేదన్నారు. ఈ విషయాన్ని ఇటీవల ఎమ్మెల్యే జారెకు విన్నవించుకొనగా ఒక్క మాటలో సమస్యను పరిష్కరించి మాకు జిల్లా మొత్తం 700 మందికి మూడు నెలల వేతన బకాయిని చెల్లించే విధంగా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి బిల్లు చేయించడం పట్ల జిల్లా విద్యా వాలంటీర్లు అందరి తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నామన్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యావాలంటీర్ల యూనియన్ స్టేట్ కార్యవర్గ సభ్యురాలు కె.భావన, మండల అధ్యక్షులు పద్దం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొరసా రాజేష్, ఎం.రమేష్, ఆర్.సాయిబాబు, ఎస్.సూర్యప్రకాష్, పి.భద్రం, సునీత, నరేంద్ర, ఖతిజా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# యువత పీడిత ప్రజల తరపున ప్రశ్నించాలి- న్యూ డెమోక్రసీ నేతలు




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- యువత ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని, పీడిత ప్రజలకు అండగా ఉండాలని న్యూ డెమోక్రసీ నేతలు అన్నారు. ప్రగతి శీల యువజన సంఘం పివైఎల్ ఇల్లందు మండల నిర్మాణ జనరల్ కౌన్సిల్ సమావేశం బుధవారం మండలంలోని కొమరారంలో జరిగింది. ఈ కౌన్సిల్ లో న్యూడెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి నరసింహారావు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరమ్ జాతీయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు చింత నరసింహారావు, మాణిక్యారం సర్పంచ్ మోకాళ్ళ క్రిష్ణ, బోయి తండా సర్పంచ్ సంతు, పోచారం సర్పంచ్ శ్రీను, న్యూడెమోక్రసీ మండల సహాయ కార్యదర్శి చింత ఉదయ్, పివైఎల్ రాష్ట్ర కమిటీ నాయకుడు మోతిలాల్ లు పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం మతాలు, కులాల, ప్రాంతాల వారీగా విభజించి పాలిస్తుందన్నారు. గుడి, గోపురాల చుట్టూ తిప్పుతుందని ,2020నూతన జాతీయ విద్యా విధానం ని రద్దు చేయాలనీ, దేశం లో రైతుల కి కనీస మద్దత్తు ధర ఇవ్వమంటే రైతులని కాల్చి చంపుతుంది అని, ప్రశ్నించే వారిని అర్బన్ నక్సలైట్ పేరుతో జైలలో నిర్భందిస్తుందని విమర్శించారు. దేశ భక్తి ముసుగులో ఈ దేశ సంపాదన ని అంబానీ, ఆదాని లకి అప్పచెప్పుతుందన్నారు. ప్రభుత్వ ఆస్తులని కార్పొరేట్ లకి కట్టాబేడుతుందని అన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలపై ఈ దేశ యువత భగత్ సింగ్, ఆజాద్, కొమరం బీమ్, బిర్స ముండా,అల్లూరి ని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలన్నారు. అనంతరం పి వై ఎల్ ఇల్లందు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**-న్యూ డెమోక్రసీ నూతన మండల కమిటీ ఎన్నిక.**

ఇల్లందు మండల కార్యదర్శి గా మోతిలాల్, అధ్యక్షులు గా రామచంద్రయ్య తో కలిపి 13మందితో నూతన కమిటీ ని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ ని చింత ఉదయ్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమం లో మూడు మాలు, జోగా క్రిష్ణ, కాంతారావు, కోటన్న, తుడుం శ్రీను, మంగ్య, మంగీలాల్, సూర్య నారాయణ, దేవా, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా గౌరిశెట్టి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా గౌరిశెట్టి కృష్ణను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ బుధవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా గౌరిశెట్టి కృష్ణ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనపై ఎంతో నమ్మకం తో మండల అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ కు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ పార్టీ ఆదేశాలను అనుసరించి కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ప్రతీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తామన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు,రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరు దయాకర్ రావు,జిల్లా అధ్యక్షుడు కేశబోయిన నరసింహారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి కోదుమూరు కోటేశ్వరరావులకు ఈ సందర్భంగా గౌరి శెట్టి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులైన గౌరిశెట్టి కృష్ణను కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు,వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు అభినందించారు.

# ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి



బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) - సారపాక ఐటీసీ పీఎస్ పీడీ గుర్తింపుసంఘం 14వ వేతన ఎన్నికలు ఎన్నికలు నిర్వహించాలని హైద్రాబాద్ లో రాష్ట్ర లేబర్ కమీషనర్ సునీత, వరంగల్ లో జాయింట్ కమీషనర్ రమేష్‌బాబుకు బిఆర్టియు సీఐటీయూ, ఐఈయూ యూనియన్ల ఆధ్వర్యంలో బుధవారం ఛాలెంజ్ లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ల నాయకులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందం ఎన్నికలు 2021 మే 3న జరిగి తరువాత గెలిచిన యూనియన్ జూలై 5న రికగ్నజేషన్ తీసుకోగా 2023 జూలై 5తో రెండేళ్ల గుర్తింపు సంఘం కాలపరిమితి ముగియడంతో ఎన్నికలు నిర్వహించాలని కమీషనర్ ను కోరారు. గత వేతన ఒప్పందంలో లేనివిధంగా టీఎస్టీయూసీ ఆన్ టైం అగ్రిమెంట్ పేరుతో వేతన ఒప్పందాన్ని పూర్తిచేస్తూ ప్రాస్పక్టివ్ వేతన ఒప్పందాలకు నాంది పలకడం జరిగిందని, ఫలితంగా వేతన ఒప్పందాలు ఇన్టైం పిరియడ్లో జరగకపోతే తర్వాత రావాల్సిన ఏరియర్స్ యాజమాన్యం కార్మికులకు చెల్లించదని దీనివల్ల కార్మికులు నష్టపోతారని గుర్తుచేశారు. రూ. 15వేలు తగ్గకుండా ప్యాకేజీ ఇస్తామని కార్మికులను నమ్మించి మోసం చేశారని, ఒక్క మ్యాన్ పవర్ ను కూడా నష్టపర్చమని 128 మ్యాన్ పవర్ ను యాజమాన్యానికి తాకట్టు చెప్పారని, ఒకేసారి బదిలీలందరినీ పర్మినెంట్ చేస్తామని వారి ఓట్లను దండుకుని నామమాత్రపు పర్మినెంట్ పాలసీని తీశారని, ఎంప్లాయిస్ క్వార్టర్స్ కనెక్ట్రక్షన్స్ 2022లో 2వ ఫేజ్, 2023లో మూడవ ఫేజ్,2024లో నాల్గవ ఫేజ్ ను ప్రారంభించాల్సి ఉండగా తట్టెడు మట్టి కూడా తీయలేని అసమర్థ చేతకాని కార్మికసంఘం అని,రూ. 200 తగ్గకుండా కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని చెప్పి మోసం చేశారని ఆ వినతిలో పేర్కొన్నారు. ఈ క్రమంలో కార్మికుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని త్వరలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆయా సంఘాల నాయకులు ఆ వినతిలో కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బీఆర్టీయూ, సీఐటీయూ, ఐఈయూ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాల సంస్థకి వైశ్య గుప్త కూలర్ అందచేత



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) - ఆర్య వైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్, ప్రధాన కార్యదర్శి జూలూరు ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థకి వైశ్య గుప్త దాత ఒక ఎయిర్ కూలర్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నరేంద్రుల ఋషికుమార్, మేడ గణేష్, కొయ్యాడ నగేష్, కొదుమూరి సురేష్, గ్రంథాలయం లైబ్రేరియన్ వరలక్ష్మీదేవి, మని మృదుల, ఇంచార్జి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మున్సిపల్ కార్మికులపని వేళలు మార్చాలి

**-షేక్ యాకుబ్ షావలి.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు మున్సిపల్ కమిషనర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం టిపియండబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పాయం వెంకన్న కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న సమస్యలను సంక్షిప్తంగా వివరించారు. ఇల్లందు పట్టణంలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు రోజురోజుకు పెరుగుతున్న ఎండ వేడి నేపథ్యంలో వడదెబ్బలకు గురి అవుతున్నారని, నిత్యం ఎండలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర అనారోగ్యాల బారిన పడకుండా ప్రతి సంవత్సరం యూనియన్ విజ్ఞప్తి మేరకు మున్సిపల్ అధికారులు వేసవికాలం లో పని వేళలు మార్చుతూ వస్తున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా పనివేళలు వెంటనే మార్చి కార్మికులు అనారోగ్యానికి గురికాకుండా చూడాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, శానిటరీ ఎస్సై రాధాకృష్ణ, కార్మిక నాయకులు నాయని కృష్ణ, వెంకన్న,వేణు,ఉమా,దుర్గా, అరుణ,వరలక్ష్మి, రామచంద్రయ్య,కృష్ణవేణి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి- సిపిఐ(ఎం)..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో సిపిఐ(ఎం)పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వరి పంట కోతలకు వచ్చాయని, పలువురు రైతులు ధాన్యం కోసి ఆరబోశారని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోయేసరికి దళారులకు తక్కువ రేటుకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని, యాసంగి పంటకు రైతులు అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టారని, ధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వ ప్రకటించిన బోనస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం, నాయకులు నూనె కోటయ్య, వెంకటేశ్వర్లు, నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# సూర్యం సేవలు మరువలేనివి



**– ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మోరంపల్లిబంజర ఉమ్మడి పంచాయతీలో సర్పంచ్‌గా పనిచేసిన తేజావత్ సూర్యం సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యం సంస్మరణ సభకు బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఉమ్మడి పంచాయతీలో ప్రజలకు సూర్యం అందించిన సేవలను గుర్తుచేశారు. అందుకే నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. అనంతరం కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ సేవాలాల్, మాజీ ఉపసర్పంచ్ భూక్యా ఆనందరావు, భూక్యా సుగుణ, తేజావత్ పున్నా, తేజావత్ భాస్కరరావు, మాలోతు లింగ్యా, వైఎఫ్సీఎస్ నిర్వాహకులు తేజావత్ జానకిరామ్, భూక్యా కృష్ణ, తేజావత్ గాంధీ, భూక్యా చంద్రశేఖర్, తేజావత్ చందర్రావు, తేజావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ లైట్‌హౌజ్ వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన తూము



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం పట్టణంలోని యంజి రోడ్డులో శ్రీ బాలాజీ లైట్ హౌజ్ నూతన వ్యాపార సముదాయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్స్ ఆంగొత్ రవి, ఆంగోత్ నవీన్‌లకు శుభాకాంక్షలు తెలిపి సమాజంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలు వ్యాపారరంగంలోనే కాకుండా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా దినదిన అభివృద్దిచెంది, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని నేటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న, చేయబోయే సంక్షేమ, అభివృధి ఫలాలను అర్హులందరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పూణెం శ్రీనివాస్, గౌస్‌పాషా, సూరిబాబు, మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలను సవరించాలి.

**–సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్ డిమాండ్.**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లు, షెడ్యూలు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని , అందరికీ రూ 28 వేలు అందేలా ప్రభుత్వం నిర్ణయించాలని సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల పనిచేసే పలు ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కనీస వేతనాల అమలు కోసం ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన కనీస వేతనాల చిత్తుప్రతిని (డ్రాఫ్ట్ లెటర్) ని సవరించాలని సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము విడుదల చేసిన తె కనీస వేతనాల ప్రభుత్వ ఉత్తర్వులు వెనక్కు తీసుకొని కార్మికుల కోసం పనిచేసే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వం కనీస వేతనాలు రూ 12 వేలు ఉండాలని ఒక డ్రాఫ్టిని సవరణల కోసం పంపిందని సిఐటియు కార్మిక వర్గం ఆ డ్రాఫ్ట్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కనీస వేతనం రూ 18000 ఉండాలని సుప్రీంకోర్టు , అనేకమంది మేధావులు చెప్పినప్పటికీ అవన్నీ బేఖాతరు చేసి కనీస వేతనాలు మరింత తగ్గించి ఇవ్వాలనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరైంది కాదన్నారు. స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్, హై స్కిల్డ్ వేతనాలను సవరిస్తూ రూ 18వేలు ,రూ 28వేలు, రూ 32వేలు ఉండే విధంగా ప్రభుత్వం నూతన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలను సవరించి కార్మిక వర్గానికి న్యాయం చేసే వరకు సిఐటియు ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, కార్మికులు వేణు, రబ్బు, బాషా,శ్రావణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మీడియా స్వేచ్ఛకు భంగం కల్గిస్తే సహించేది లేదు

**–టీయుడబ్ల్యుజే (ఐజేయూ) హెచ్చరిక**

**–ఐటీడీఏ పీవో, ఏఎస్పీ, ఆర్డీవోలకు వినతిపత్రాలు**



భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) – మీడియా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు భంగం కల్గిస్తే సహించేది లేదని టీయుడబ్ల్యుజే(ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.వి.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీహరిలు హెచ్చరించారు. ఇటీవల ఇసుక రీచ్ లో అక్రమాలపై కవరేజీకి వెళ్లిన మీడియాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, చర్లలో అధికారులు తప్పుడు ఫిర్యాదులు చేసి, ఇసుక రీచ్లోకి మీడియా రావొద్దంటూ అల్టిమేటం జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భద్రాచలంలో బుధవారం ఐటీడీఏ పీవో ప్రతీక్, జైన్, ఏఎస్పి ఆఫీసులో, ఆర్డీవో దామోదర్ కు మీడియా స్వేచ్ఛకు, పాత్రికేయుల హక్కులకు భంగం కల్గించే వారిపై చర్యలు తీసుకోవాలని, పాత్రికేయులకు రక్షణ కల్పించాలంటూ వినతిపత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. రైజింగ్ కాంట్రాక్టర్లు కొందరు అమాయక ఆదివాసీల సొసైటీ సభ్యులను రెచ్చగొట్టి మీడియాపై దాడులకు పురిగొల్పడం దారుణం అన్నారు. తమ అక్రమాలను వెలుగులోకి తెస్తున్నందుకే మీడియా పై ఇలాంటి బరితెగింపు కార్యక్రమాలకు ఒడిగడుతున్నట్లుగా వారు అభిప్రాయపడ్డారు. ఇసుక, గ్రావెల్, కంకరలను అడ్డగోలుగా పీసా, వాల్టా చట్టాలను తుంగలో తొక్కి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కాంట్రాక్టర్లు మీడియాపై అవాకులు, చవాకులు పేలడం తగదని హెచ్చరించారు. ఇలాంటి అక్రమార్కులకు కొమ్ముకాస్తూ మీడియాను బెదిరిస్తున్న ఆఫీసర్ల పైనా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో మీడియాపై దాడికి దిగిన, బెదిరింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేంత వరకు దశలవారీగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ సభ్యులు పిల్లి రాజు, సత్యానంద్, కృష్ణ,రాజాకిరణ్, నాయుడు, సతీష్, దుర్గారెడ్డి, తమ్మళ్ల రాజేశ్, బాలాకిరణ్, వాసు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## సూర్యం కుటుంబానికి పలువురు పరామర్శ



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం సూర్యం సంస్మరణ సభ సందర్భంగా పలువురు వేర్వేరుగా హాజరై సూర్యం చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. తొలుత జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత రామకొండారెడ్డి దంపతులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా డీసీసీబీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య వేర్వేరుగా సూర్యం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు జడ్పీటీసీ భూక్యా కళావతి, అంజనాపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బానోతు శ్యామ్, మండల నాయకులు చేతులపెద్దవీర్రాజు, వెంకటరత్నం, తేజావత్ రాము, బీజేపీ మండల అధ్యక్షుడు సాయిశ్రీను, కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని చింతిర్యాల కాలని గ్రామంలో రావులపల్లి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించాడనే విషయాన్ని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలుసుకొని వారి స్వగృహంనకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్‌కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, ఏనుగుల సత్యనారాయణ, చుంచ్చు రామూర్తి, బొల్లినేని గణేష్, పిట్టా శ్రీను, మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# బీజాపూర్‌లో భారీ ఎన్కౌంటర్

- భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య కాల్పులు...
- ఆరుగురు మావోయిస్టుల మృతి
- వివరాలు ప్రకటించిన బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేందర్ యాదవ్





చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) - బీజాపూర్‌లో బుధవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని బాస గూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని చికూర్ బత్తి తాళిపేరు నదిఒడ్డున అటవీ







ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టు మావోయిస్టులు హతమయ్యారని ఒకరిని సజీవంగా పట్టుకున్నారని వెల్లడించాయి. మావోయిస్టుల కదలికలపై పక్కా సమాచారంతో కూంబింగ్ చేపట్టగా.. భద్రతా బలగాల రాకను పసిగట్టి మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరపడంతో ఆరుగురు మావోయిస్టులు చనిపోయారు. మిగతా మావోయిస్టుల కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. కాగా, మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అందులో ఓ మహిళా మావోయిస్టు మృతదేహం కూడా ఉందని వెల్లడించాయి. మావోయిస్టుల డంప్ లో భారీగా మందుగుండు సామగ్రి, ఆయుధాలను గుర్తించామని అధికారులు తెలిపారు. ఇటీవల ఈ ఏరియాలోనే ముగ్గురు స్థానికులను బాస గోడలో హోలీ పండుగ రోజున మావోయిస్టులు చంపేశారని తెలిపారు.

## నిరంతర పర్యవేక్షణలోఎన్నికల కోడ్ అమలు

**- తాసిల్దార్ కోట రవికుమార్.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు పరిసర ప్రాంతాలలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మూడు టీం లు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని ఇల్లందు తాసిల్దార్ కోటరవికుమార్ తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులతో పార్లమెంటరీ ఎన్నికల సమావేశం తాసిల్దార్ కోట రవికుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మూడు టీములు మూడు చెక్పోస్టులలో నిరంతర పర్యవేక్షణ జరుపుతున్నారని, మద్యం డబ్బులను చేరవేరాదని మద్యం డబ్బులతో ఓటర్లను ప్రభావితం చేసే వారి పట్ల కఠిన శిక్షలను అమలు జరుపుతామన్నారు. ప్రజలు తమ సొంత అవసరాల కోసం రూ 50వేలకు మించి తమ వెంట తీసుకో పోరాదని, అవసరం రీత్యా రూ 50 వేలకు మించి డబ్బులు కలిగి ఉన్న అందుకు సంబంధించి లింక్ డాక్యుమెంట్లు పత్రాలు రసీదులు కలిగి ఉండాలన్నారు.ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు పార్టీల వారు సంయమనం పాటించి ప్రశాంతంగా సజావుగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు.అందుకు విరుద్ధంగా ప్రవర్తించినవారు శిక్షకు గురి కాక తప్పదని తాసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం నుండి ఎండి అబ్దుల్ నబీ, ఆలేటి కిరణ్,కాంగ్రెస్ పార్టీ నుండి సుదర్శన్ కోరి, బిజెపి నుండి బాలగాని గోపి కృష్ణ, ప్రజా పందా నుండి యాకోబ్ షావలి, తెలుగుదేశం పార్టీ నుండి ముద్రగడ వంశీ, ఆర్ఐ పద్మ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే సమ్మర్ అలర్ట్ ప్రకటించాలి!



**- డాక్టర్ మద్దెల శివకుమార్**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - ఎండ తీవ్రత దాదాపు 40 డిగ్రీలు దాటి భగభగ మండే ఎండలు ప్రజ్వరిల్లుతున్న ెంటనే ఆరోగ్యశాఖ అధికారులు కళ్ళు తెరిచి సమ్మర్ అలర్ట్ ప్రకటించాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో డాక్టర్ మద్దెల మాట్లాడుతూ మిట్ట మధ్యాహ్నం వేళ నిప్పుల వర్షం కురుస్తూ చిన్నపిల్లలు వృద్ధులు మహిళలు బయటికి రావాలంటేనే భయపడుతున్న ఈ తరుణంలో ఆరోగ్యశాఖ అధికారులు సమ్మర్ అలర్ట్ ప్రకటించకుండా మీనమేషాలు లెక్కపెడుతూ కళ్ళ లేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారని ఇది ఎంతో శోచనీయమన్నారు. సమ్మర్ అలర్ట్ ప్రకటించాలని, ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఆయా కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బస్టాండ్‌ల వద్ద రైల్వే స్టేషన్ వద్ద విరివిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరారు. రోడ్లపై వాటర్ స్ప్రేయింగ్ చేయించాలని శీతల కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వడదెబ్బ తగిలితే ప్రజలు అనారోగ్యానికి గురి కావడమే కాకుండా అది ప్రాణాంతకానికి కూడా దారి తీయొచ్చు అని ఈసారి ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న కూడా ఆరోగ్యశాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకుండా జాగ్రత్తలు తీసుకోకుండా ఉండడం ఎంతో అన్యాయమని ఈ విషయంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు కూడా చొరవ తీసుకోవాల కోరారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కూడా ఆరోగ్యశాఖ సమ్మర్ అలర్ట్ ప్రకటించి తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఆమద్దెల విజ్ఞప్తి చేశారు. ఈ అత్యవసర సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అపరబాలు అల్లి శంకర్, మందా వెంకన్న, సంఘ రాష్ట్ర ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు 1హెచ్‌పి మోటర్ వితరణ

**- లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్**

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - పాల్వంచలో గల వికలాంగులకాలనీ ప్రభుత్వ పాఠశాలలో సుమారు 280 మంది విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలకు మంచినీటి అవసరాలు తీర్చడం కోసం 16000..1హెచ్‌పి మోటార్ వితరణగా అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు డిస్టిక్ కో-ఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ మోటర్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆరుద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద స్థితిలో ఉన్న ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రుల పిల్లలు చదువుకుంటున్నారు. ఈ పిల్లల జీవితాలు మంచి మార్గంలో ఉన్నత స్థితికి చేరాలని వారికి చదువులకు అవసరమైన సేవా కార్యక్రమాలకు లైన్స్ క్లబ్ పాల్వంచ గోల్డ్ ఎప్పుడు ముందుంటుందని స్కూల్ పిల్లలందరూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధతో విని మంచిగా చదువుకోవాలని ఆరుద్ర పిలుపునిచ్చారు. అదేవిధంగా దుస్తులు శుభ్రంగా ఉంచుకోవాలని చేతులు శుభ్రంగా కడుక్కొని భోజనాలు చేయాలని ఉదయం సాయంత్రం స్థానాలు ఆచరించి ఆరోగ్యంగా ఉండి చక్కగా చదువుకోవాలన్నారు. ప్రోగ్రాం చైర్పర్సన్ పుట్టా నాగేశ్వరరావు మరియు కాట నవీన్, పోట్రు సతీష్, క్లబ్ అధ్యక్షులు చేపూరి బ్రహ్మచారి, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యా వాలంటీర్లకు బకాయి జీతం చెల్లింపు



## - ఎమ్మెల్యే జారేకు ధన్యవాదాలు తెలిపిన వాలంటీర్లు

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటీర్లుగా పనిచేసినటువంటి 700 మంది విద్యా వాలంటీర్లకు 2019-20 సంవత్సరంలో కరోనా కారణంగా నిలిచిపోయిన జనవరి, ఫిబ్రవరి, మార్చ్ మూడు నెలల పెండింగ్ శాలరీని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ చొరవతో వేతనం చెల్లింపు జరిగింది. ఈ మేరకు బుధవారం మండలపరిధిలో గండుగులపల్లి ఎం ఎల్ ఏ క్యాంప్ ఆఫీస్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మూడు సంవత్సరాలలోమేము పలుమార్లు పెండింగ్ శాలరీ కోసం అధికారులను కలిసామని అయినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ రాజ్య పరిధిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి సమస్య విన్నవించుకొనగా ఒక్క మాటలో సమస్యను పరిష్కరించి 3 నెలల వేతన బకాయిని చెల్లించే విధంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌తో మాట్లాడి బిల్లు చేయించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా వాలంటీర్లు అందరి తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యా వాలంటీర్ల టివివిఎస్ యూనియన్ స్టేట్ కార్యవర్గ సభ్యురాలు కే.భావన, అదేవిధంగా అశ్వరావుపేట మండల అధ్యక్షులు పదం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొరసా రాజేష్, రమేష్, సాయిబాబు, సూర్యప్రకాష్, భద్రం, సునీత, నరేంద్ర, దమ్మపేట మండలం నుంచి ఖదీజా బేగం పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా కోర్టులలో ఈ - సేవా కేంద్రాలు



## - ప్రారంభించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై.చంద్రచూడ్

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - జిల్లా కోర్టులలోని ప్రాంగణంలో ఈ-సేవ కేంద్రాలను భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డివై.చంద్రచూడ్ బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పి.ఎస్. నరసింహ, ఎస్.వి.భట్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి అలోక్‌ఆరాధే, హైకోర్టు న్యాయమూర్తులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్‌వసంత్, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ చందపాషాపై జరిగిన దాడికి ఖండన

### - కోప్షన్ సభ్యులు షేక్ బుడే..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - సోమవారం రాత్రి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని 8 వ వార్డు బిఆర్‌యస్ కౌన్సిలర్ షేక్ చంద్‌పాషాపై ప్రత్యర్థులు చేసిన దాడిని మండల కొ-అప్షన్ సభ్యులు షేక్ బుడే బుధవారం ఖండించారు. రాజకీయాలలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరని ఈ క్రమంలో కాన్సిలర్ చంద్‌పాషాపై దాడి చేయడం అమానుషమన్నారు. రంజాన్ మాసంలో సాయంత్రం సమయంలో ఉపవాసాలు చెల్లించడానికి వెళుతున్న చంద్‌పాషాను దారికాసి దుండగులు దాడిచేయడం అత్యంత దారుణమన్నారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ముఖ్య అనుచరుడిగా ఉన్న చంద్ పాషాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## పెనగడప చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ

### - రూ. 2.14 లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో పెనగడప గ్రామం సరిహద్దులోని చెక్ పోస్టు (ఎస్ఎస్‌టి) వద్ద గురువారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రూ.2,14,500/-లు నగదును ఎలాంటి ఆధారాలు చూపని కారణంగా స్వాధీనం చేసుకున్నారు.

# మద్యం మత్తులో ప్రధానోపాధ్యాయుడు



చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) - విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన ఉపాధ్యాయుడు పట్టపగలే పాఠశాలలో మద్యం సేవిస్తూ వృత్తికే కళంకం తెచ్చాడు. ఈ సంఘటన చర్ల మండల పరిధిలోని జిపిపల్లి గ్రామపంచాయతీ పరిధి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బానోతు కృష్ణ అనే ప్రధాన ఉపాధ్యాయుడు పాఠశాలలోని విద్యార్థులను మద్యంమత్తులో కొట్టడంతో గమనించిన కొందరు గ్రామస్తులు సెల్‌ఫోన్‌లో వీడియో తీశారు. పాఠశాలలో మద్యపానంపై ఉపాధ్యాయుడిని నిలదీశారు. స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు గదిలో బంధించి తాళం వేశారు. అనంతరం గ్రామ పెద్దలు తల్లిదండ్రులు మందలించి వదిలేశారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వేసవిలో మున్సిపల్ కార్మికులపని వేళలు మార్చాలి

### -షేక్ యాకుబ్ షావలి.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు మున్సిపల్ కమిషనర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం టిపియండబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పాయం వెంకన్న కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న సమస్యలను సంక్షిప్తంగా వివరించారు. ఇల్లందు పట్టణంలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు రోజురోజుకు పెరుగుతున్న ఎండ వేడి నేపథ్యంలో వడదెబ్బలకు గురి అవుతున్నారని, నిత్యం ఎండలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర అనారోగ్యాల బారిన పడకుండా ప్రతి సంవత్సరం యూనియన్ విజ్ఞప్తి మేరకు మున్సిపల్ అధికారులు వేసవికాలం లో పని వేళలు మార్చుతూ వస్తున్నారన్నారు.ఈ సంవత్సరం కూడా పనివేళలు వెంటనే మార్చి కార్మికులు అనారోగ్యానికి గురికాకుండా చూడాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, శానిటరీ ఎస్సై రాధాకృష్ణ, కార్మిక నాయకులు నాయని కృష్ణ, వెంకన్న,వేణు,ఉమా,దుర్గా, అరుణ,వరలక్ష్మి, రామచంద్రయ్య,కృష్ణవేణి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి- సిపిఐ(ఎం)..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో సిపిఐ(ఎం)పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వరి పంట కోతలకు వచ్చాయని, పలువురు రైతులు ధాన్యం కోసి ఆరబోశారని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోయేసరికి దళారులకు తక్కువ రేటుకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని, యాసంగి పంటకు రైతులు అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టారని, ధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వ ప్రకటించిన బోనస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం, నాయకులు నూనె కోటయ్య, వెంకటేశ్వర్లు, నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఇన్నర్ ఫోరంలో ముగిసిన సోషల్ ఆడిట్..

**-60 వేల రూపాయలు పెనాల్టీ, -80 వేల 774 రికవరీకి సిఫారసు**

**-వర్క్ ఫైల్స్ నిర్వహణలో నిర్లక్ష్యం, -పలు పనుల కొలతలలో తేడాలు..**

**-సక్రమంగా లేని రిజిస్టర్ల నిర్వహణ..**

**-పంచాయతీ కార్యదర్శికి వెయ్యి రూపాయలు జరిమానా..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి,మార్చి27) మండల కేంద్రములోని ఎంపీడీవో కార్యాలయంలో రెండు రోజులుగా నిర్వహించిన ఇన్నర్ ఫోరం సోషల్ ఆడిట్ బుధవారం వచ్చిన 41 గ్రామపంచాయతీలలో జరిపిన సోషల్ ఆడిట్ నివేదికల ప్రకారం 60 వేల రూపాయలు పెనాల్టీతోపాటు 80774 రూపాయలు రికవరీ చేయాలని సిఫార్సు చేస్తున్నట్లు అడిషనల్ డిఆర్ డిఓబి శిరీష తెలిపారు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ముగిసిన సోషల్ ఆడిట్ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ ఉపాధి హామీ పనులకు సంబంధించి జరిగిన పనులలో ఆడిట్ యందు తేడా కనబడిందన్నారు టెక్నికల్ సమస్యలు ఉండటంతో పే స్లిప్పులు పంపిణీలో జాప్యం జరిగినట్లు గుర్తించారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబందించి కారేపల్లిలో 15వ సామాజిక తనిఖీలో భాగంగా బుధవారం ఎంపీఓ పర్వీన్ కైసర్ అధ్యక్షతన ప్రారంభమైంది. మంగళవారం నిర్వహించిన 18 గ్రామ పంచాయతీల నివేదికల సమర్పించగా 23 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆడిట్ నివేదికను పరిశీలించారు మండల పరిధిలోని జైత్రంతండా గ్రామపంచాయతీలో నర్సరీ మొక్కల విషయంలో పంచాయతీ కార్యదర్శి 1000 రూపాయల ఫైన్ ను విధించినట్లు డి ఆర్ డిఓఏడి శిరీష తెలిపారు.ఇకపోతే గేట్ రేలకాయలపల్లి పంచాయతీలో వంద రోజులు పూర్తయిన వారికి పేమెంట్ జరగలేదని గుర్తించారు.తెలంగాణ క్రీడ మైదానానికి సంబంధించి 17,275 రూపాయల అమౌంట్ లో 7 5 75 రూపాయలు తేడా ఉన్నట్లు గుర్తించారు అదేవిధంగా పలు గ్రామపంచాయతీలో రోజ్గార్ దివస్ నిర్వహించడం లేదని తెలుస్తుంది ఇక పోతే నాను నగర్ తండా పంచాయతీలో ఏడు రిజిస్టర్లు 36 నెలలుగా పూర్తి చేయకుండా ఉండి ఒకేసారి అప్డేట్ చేసినట్లు నివేదికలో తెలిపారు.రెండు రోజులు ఆడిట్లో ప్రధానంగా 2022ఏప్రిల్ నుండి 2023 మార్చి వరకు నాలుగు కోట్ల 82 లక్షల 49 వేల సంబంధించి సామాజిక తనిఖీ బృందం జరిగిన పనుల వివరాలపై నివేదిక రూపొందించారు ఇందులో వేతనాల కింద నాలుగు కోట్ల 43 లక్షల 39,541 మెటీరియల్ కింద 39 లక్షల పదివేల 156 రూపాయలు ఖర్చు చేయడం జరిగింది పంచాయతీలకు సంబంధించి నివేదికలను సమర్పించారు.బుధవారం 23 పంచాయతీలకు సంబంధించి సోషల్ ఆడిట్ నివేదికలను పరిశీలించారు సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో పరిశీలించిన ఉపాధి పనులలో ఎన్నో అవకతవకలు బయటకొస్తున్నాయి నిర్వహణ లోపాలను ప్రధానంగా గుర్తించారు. పనుల పర్యవేక్షణ నిర్వహణ రిజిస్టర్లు సక్రమంగా రాయకపోవడానికి సామాజిక బృందం గుర్తించారు పనులు జరిగిన ప్రాంతాల్లో మూడు రకాల ఫోటోలు తీయాలని ఆదేశించిన సక్రమంగా సంబంధిత బాధ్యులు పాటించడం లేదనేది పంచాయతీల నివేదికలలో స్పష్టమవుతుంది అదేవిధంగా పలు గ్రామాల్లో జరిగిన పనులలో కొలతలు తేడాలలో గుర్తింపుతోపాటు ఇజిఎస్ పనులకు సంబందించి ఉపాధి హామీ కూలీల మస్టర్ల నిర్వహణ సరిగా లేనట్లు కనుగొన్నారు.కొన్ని పంచాయతీలలో నిర్వహించాల్సిన నిర్వహణ తీరు సరిగా లేనట్టు గమనించారు.పంచాయతీలకు సంబందించి పనుల నివేదికను అందజేసారు.ప్రధానంగా ఆయా పంచాయతీలలో సంబందిత కార్యదర్శులు తమ రికార్డులను సక్రమంగారాయకపోవడంతో పాటు పరిశీలనకు వచ్చిన సామాజిక బృందం సభ్యులకు కార్యదర్శులు రికార్డులు అందజేయనట్లుగా గుర్తించారు. పంచాయతీలకు సంబందించి అధికారుల పర్యవేక్షణలో నివేదికలను పరిశీలించారు. ఆప్పాయిగూడెం గ్రామపంచాయతీ లో జరిగిన పనులను పరిశీలిస్తే ఇలా ఉన్నాయి ప్రధానంగా వర్క్ ఫైల్స్ నిర్వహించడం లేదని మూడు దశల ఫోటోలు తీయడం లేదని గుర్తించారు ఈ కార్యక్రమంలో ఏపీ డి శ్రీదేవి శాస్త్రి సురేందర్ ఏపీవో అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పుణ్యక్షేత్రానికి నిలయంగా పునీత చిన్న తేజమ్మ దేవాలయం

## -కల్లూరు విచారణ గురువులు ఫాదర్ సురేష్ జోష్ :

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (26) :** దేవాలయంలో మోకరించి మనసారా ప్రార్థన చేస్తే గొప్ప దీవెనలు అందుతాయి తపస్కాల ఉపవాస దీక్షలో నిలివెత్తిన అద్భుతాలు పునీత చిన్న తేరే జమ్మ దేవాలయం (ఆర్ సి ఎం) 1972లో నాలుగు ఎకరాల 20 గుంటల స్థలములు అద్భుత కట్టడాలకు నిలయంగా జాతీయ రహదారికి ఆనుకొని నిర్మించబడిన దేవాలయం, ఎందరో పునీతులు ,మరెందరు ఫాదర్లు ,ఎందరో సిస్టర్లు, ఈ చర్చిలో ప్రార్థనలు చేసి అద్భుతాలకు నిలయంగా ప్రేమాను రాగాలకు మాతృమూర్తిగా, ఎన్నో సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి స్వస్థత నిచ్చే దేవాలయంగా, గర్భఫలము లేక బాధపడుతున్న వారికి గర్భఫలాన్ని ఇచ్చిన గొప్ప మహా దేవాలయం పునీత చిన్నతరేజమ్మ.దేవాలయం అని విచారణ గురువులు రెవ.ఫాదర్ సురేష్ జోష్ అన్నారు . తపస్కాలం ప్రారంభమై నేటికీ 44 రోజులు కావస్తున్న తరుణంలో తపస్కాలం లో ఎన్నో అద్భుతాలకు నిలియంగా మారి మ్రొక్కిన వారికి దీవెనలు అందించిన గొప్ప దేవాలయంగా , పుణ్యక్షేత్రంగా నేడు వర్ధిల్లుతున్నదని ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని బాధలు వచ్చినా ,ఆపదలు వెంటాడిన ఈ పవిత్రమైన దేవాలయంలో మోకరించి నిండు మనసుతో ప్రార్థన చేసుకుని నమ్మకముతో నమ్మిన వారికి గొప్ప ఫలాలను అందించే దేవాలయంగా కీర్తికెక్కిందని , విచారణ పరిధిలోని లింగాల, కిష్టయ్య బంజర్ ,కప్పల బంధం, పేరువంచ ,చంద్రుపట్ల, రఘునాథ బంజర్, హనుమ తండా ,గనియాతండా, లక్ష్మాతండా ,తూర్పులో కారం, పుల్లయ్య బంజర తదితర గ్రామాల ప్రజల సైతం దేవాలయంను సందర్శించి తమ మొక్కలను తీర్చుకుంటే, కాక దేవాలయ అభివృద్ధికి రోజు రోజు ప్రసిద్ధిగాంచిన దేవాలయంగా కీర్తి ప్రతిష్టలు వెల్లువెత్తుతున్నాయని, తపస్కాలం లోనే చివరి వారంలో ఏసు ప్రభు యొక్క సిలువ వేసిన ఘట్టాలకు నిలయంగా ఆదివారము రోజున మ్రాను కొమ్మలాదివారం, గురువారం కడరాత్రి భోజనం ,శుక్రవారం పవిత్ర సిలువ మార్గంగా పురవీధులలో కళ్లకు గంతలు కట్టినట్టుగా బహిరంగ సిలువ మార్గం ఏసు పడిన పాట్లు ఘడియలు ఒంటి ఘట్టాలతో ,శనివారం అర్ధరాత్రి నుండి తెల్లవారి ఆదివారం ఉదయం ఐదు గంటల వరకు మృతులలో నుండి లేచిన యేసు యొక్క పునరుత్తాను వేడుకలు అంగరంగ వైభవంగా ఆహ్లాదకరమైన ప్రదేశములో ప్రార్థనలు, దివ్య బలి పూజ, కార్యక్రమం అనంతరం ఈస్టర్ పండుగ తో ప్రజలు ఆనందాలకు నిలయంగా ఉంటారని ఆయన అన్నారు.



# కాంగ్రెస్ గూటికి సొసైటీ డైరక్టర్ మర్సకట్ల రోషయ్య



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మార్చి27) సింగరేణి సొసైటీ డైరక్టర్ సీతారాంపురంకు చెందిన మర్సకట్ల రోషయ్య బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు.సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోత్ రాంమ్మూర్తి ఆధ్వర్యంలో ఖమ్మం వెళ్ళిన సొసైటీ డైరక్టర్ రోషయ్యకు వైరా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రజా సేవకు అంకితం కావాలన్నారు.ప్రజా సేవ చేస్తేనే గుర్తింపు వస్తుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌ను ప్రజాసంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు బోల్ల రమేష్, నాయకులు తలారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాతగొడవలతో పురుగుమందును నోట్లో పోసే యత్నం..

**-ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాధితుడి మృతి..**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మార్చి27) పాత గొడవల నేపధ్యంలో పురుగు మందు నోట్లో పోయగా చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం మంగళితండాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...మంగళితండాకు చెందిన దారావత్ పాండ్యా(65)కు దారావత్ వీరబాబులు పక్కపక్క ఇండ్ల నివాసులు. వీరి ఇండ్ల మధ్య ఉన్న వేప చెట్టు ఆకుల విషయమై కొంతకాలంగా గొడవ జరుగుతుంది.ఫిబ్రవరి 6 వతేదిన వీరి మధ్య గొడవ జరగటంతో వీరబాబు ఆవేశంతో పురుగుమందును పాండ్యా నోటిలో పోయటానికి ప్రయత్నం చేశాడు. అసందర్భంగా పురుగుమందు కండ్లలో పడింది.అప్పటి నుండి కనుచూపు మందగించటంతో ఈనెల 14వ తేదిన ఖమ్మంలోని ప్రయివేటు ఆసుపత్రిలో చేరాడు.ఈవిషయమై నిందితుడు వీరబాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు.చికిత్స పొందుతున్న దారావత్ పాండ్యా పరిస్ధితి విషమించి బుధవారం మృతి చెందాడు. కారేపల్లి పోలీసులు వీరబాబుపై పెట్టిన హత్యయత్నం కేసును హత్య కేసు గా మార్చారు.దీనిపై సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి విచారణ చేస్తున్నారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన జడ్పీ చైర్మన్

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



పంట చేతికందే సమయంలో ఎండిపోయిన మొక్కజొన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సాయమందించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని ఆళ్లపాడు రెవెన్యూ పరిధిలోని ఎండిపోయిన మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. సాగునీరందక పంట ఎండిపోయిన మొక్కజొన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గతంలో నష్టపోయిన మొక్కజొన్న రైతులకు కేసీఆర్ ఆర్థిక సాయమందించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతు సమస్యల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, వేమూరి ప్రసాదు జంగా రవి, పారా ప్రసాదు, గజ్జల వెంకటేశ్వర్లు యార్లగడ్డ నరసింహ , మొర్ల నరసింహారావు మోదుగుల నాగేశ్వరరావు రైతులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మైత్రి మహిళ సేవ సమితి మరియు సావిత్రి మాత సైన్యం సంయుక్త ఆధ్వర్యంలో

### -నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



**ఖమ్మం -సూర్య మేజర్ న్యూస్....**
ఖమ్మం బోస్ బొమ్మ సెంటర్లో ఝాన్సీ అనే మహిళ భర్త కోల్పోయి నాలుగురు ఆడపిల్లలతో అద్దె ఇంట్లో కిరాయికుంటూ జీవితం కొనసాగిస్తుంది . ఇటీవలే ఆమె ఆరోగ్యం పరిస్థితి కూడా బాగాలేదు అట్టి విషయాన్ని మైత్రి మహిళ సేవ సమితి మరియు సావిత్రి మాత సైన్యం దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ఝాన్సీ ని పరామర్శించి నెలకు సరిపోయే నిత్యవసర సరుకులు మరియు బియ్యం , కూరగాయలు అందించి ఆదుకున్నారు . సొంతిల్లు కూడా లేని పరిస్థితి ఆమెది . నలుగురు ఆడపిల్లలు సాదలేక నానా కష్టాలు పడుతూ ఉంటుందని ప్రభుత్వం నుంచి ఏదోరకంగా సహాయం అందించాలని కోరారు . మానవత్వ దృక్పథంతో సహాయం చేసే వారు ఉంటే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో మైత్రి మహిళ సేవ సమితి అధ్యక్షురాలు కోర్లపాటి అన్నపూర్ణ వారి బృందం కొప్పుల నాగమణి , పోనెపల్లి నాగమణి , సుందరమ్మ మరియు రంజాన్ బి , సావిత్రి మాత సైన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ఉపేంద్ర బాయి , జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడాల ఝాన్సీ , జిల్లా నాయకురాలు లక్ష్మి , ప్రమీల , ఉష తదితరులు పాల్గొన్నారు .

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని ఇటీవలే మరణించిన బాధిత కుటుంబ సభ్యులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారంపరామర్శించారు. కేసుపల్లి గ్రామంలో వృత్తి చెందిన శెట్టిపల్లి సురేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామ ర్శించి ఓదార్చారు. సురేష్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కొనయపాలెం లో మృతి చెందిన వాంకుడు సాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, ఏనుకూరు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు ,లెళ్ల వెంకటరెడ్డి ,రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ,ప్రముఖ వైద్యులు డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శెట్టిపల్లి సురేష్ చిత్రపటానికి వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బానోతు సురేష్ నాయక్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్ర్రాలలో సౌకర్యాల పై నిర్లక్ష్యం చేయవద్దు

### -తహశీల్దార్ గౌరీశంకర్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పోలింగ్ కేంద్రాల లో సౌకర్యాల పై నిర్లక్ష్యం చేయవద్దని నేలకొండపల్లి తహశీల్దార్ గౌరీశంకర్ సూచించారు. మం డలం లోని ఆచార్లగూడెం, ఆరెగూడెం,కోనాయిగూడెం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను బుధవారం సందర్శించారు.అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.కేంద్రాల నిర్వహణ కు తగిన ఏర్పాట్లు గురించి అడిగవ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాల లో అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఓటర్ల కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.అనంతరం జిల్లా సరిహద్దు పైనంపల్లి,రాష్ట్ర సరిహద్దు అప్పలనరసింహాపురం వద్ద ఉన్న చెక్ పోస్ట్ ను సందర్శించారు.వాహనాలు తనిఖీలు పరిశీలించారు.ఎంతటి వారినైనా సరే వాహనాలు తనిఖీ చేయాలని ఆదేశించారు.ఆయన వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు తదితరులు ఉన్నారు.

# కే టీ ఆర్‌కు జైలు కూడు తప్పదు

### - మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి ఫైర్...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మాజీ మంత్రి కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తున్నాడని, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.గాంధీ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ,రేవంత్ రెడ్డి ఢిల్లీకి పైసలు తీసుకోపోతున్నాడనేది హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ పార్టీ గురించి తర్వాత ముందు లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన మీ చెల్లెను కాపాడుకో ం-??? అని ఆయనఫైర్ అయ్యారు.మీ చెల్లె తీహార్ జైలుకి వెళ్ళింది త్వరలోనే నువ్వు చర్లపల్లి జైలుకి పోవడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజలకి మీ మీద ఎంత వ్యతిరేకత ఉందో మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పును కాంగ్రెస్ పార్టీ కి కట్టబెట్టారు. అట్టి విషయాన్ని మరచి ఇంకా అధికారంలో ఉన్నాము అని మతి భ్రమించి మాట్లాడుతున్నారని ,ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ఓటమి చవి చూడక తప్పదని అన్నారు. దమ్ముంటే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలని, కేటీఆర్‌కు పిడమర్తి సవాల్ విసిరారు.



త్వరలోనే చర్లపల్లి జైలుకి కేటీఆర్..
పిడమర్తి రవి కీలక వ్యాఖ్యలు

# యం పీ పీ సేవలు అభినందనీయం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా లో ఉన్న మోపి మానసిక వికలాంగుల కేంద్రం లో బుధవారం కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ పెద్ద కుమారుడైన బానోత్ అనీష్ కృష్ణ నాయక్ జన్మదినం సందర్భంగా, కుటుంబ సామేతంగా అనాధ ఆశ్రమమును వారు సందర్శించి అనాధ పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ఉన్న అనాధ పిల్లలు అందరికీ పండ్లు అందజేయడం జరిగింది.ఆశ్రమానికి రూ,7000 రూపాయలు విరాళం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ , ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం నాకు నా కుటుంబ సభ్యులు అందరికీ చాలా సంతోషంగా ఉందని ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎప్పుడైనా అనాధ పిల్లలకు సహాయం చేయుటకు ఎల్లప్పుడూ నా వంతు వారికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి గౌరిల పాడుతండా మాజీ సర్పంచ్ బానోత్ సరస్వతి ఆశ్రమ బాధ్యులు అనాధ పిల్లలు పలువురు పాల్గొన్నారు.



# ప్రయాణికుల దాహార్తి తీర్చిన ఆళ్ళకుంట

### -కల్లూరు బస్టాండులో కూలింగ్ మినరల్ వాటర్, -ప్రారంభించిన డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి
### -దాత ఆలకుంట నరసింహారావును అభినందించిన డిఎం
### -ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి అన్నివేళలా అందుబాటులో మంచినీళ్లు



**కల్లూరు మార్చి27(సూర్య న్యూస్):**
వేసవికాలం దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు కల్లూరు బస్టాండ్ లో ఏర్పాటు చేసిన చల్లని మినరల్ వాటర్ చలివేంద్రమును బుధవారం సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలల పాటు చల్లని మినరల్ వాటర్ అందించేందుకు ముందుకు వచ్చిన దాత ఆళ్లకుంట నరసింహారావు ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. మూడు నెలలపాటు ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి తన సొంత ఖర్చులతో చల్లని మినరల్ వాటర్ అందించడం అభినందనీయమని అన్నారు. కల్లూరు ప్రాంతవాసులు ఆర్టీసీ ఏ కార్యక్రమం చేపట్టిన తన వంతు దాతృత్వాన్ని చాటుకునేందుకు ముందుంటున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కల్లూరు బస్టాండ్ లో ప్రతి సంవత్సరం ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ అందించడానికి ముందుకు వస్తున్న దాతలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. మూడు నెలల పాటు ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ను అందిస్తున్న దాత ఆలకుంట నరసింహారావు దృశ్యాలువాతో డిపో మేనేజర్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, దామల సురేష్ బాబు, హ్యూమన్ రైట్ తెలంగాణా ప్రెసిడెంట్ యనుమల రుక్మిణి, రాము, ఉస్మాన్, ధారా రంగ, కిషోర్ దత్తు, నోటి కృష్ణారెడ్డి, బాల, బొడ్డు ప్రసాదు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు పాకనాటి అనంతరెడ్డి (పెద్దరెడ్డి)మృతి

## - మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసిన నివాళులు అర్పించిన

## -వర్తక సంఘం పట్టణ అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాకనాటి అనంత రెడ్డి (పెద్దరెడ్డి)80 బుధవారం మృతి చెందారు.పాకనాటి అనంతరెడ్డికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు.కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకుడిగా మంచి పేరు సంపాదించాడు.కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారు.పాకనాటి అనంతరెడ్డి మరణ వార్త తెలిసిన వెంటనే నేలకొండపల్లి పట్టణ వర్తక సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రేగూరి హనుమంతరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబానికి తన సంతాపం సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ పాకనాటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సేవ చేసాడని గ్రామ అభివృద్ధి కి కూడా విశేష కృషి చేసినట్లు తెలిపారు.ఆయన మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి కట్టుబడిన వ్యక్తిగా పేరు సంపాదించాడాని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మండల నాయకులు నెల్లూరి భద్రయ్య,జంగం లక్ష్మీనారాయణ,పాలేరు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,గ్రామ మాజీ సర్పంచ్ తురక పాపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకనాటి కన్నా రెడ్డి,పులిమి వీరారెడ్డి,కొమ్మినేని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# రామ్ చరణ్ జన్మదిన వేడుకలు..






ఖమ్మం టౌన్ న్యూస్.

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవం సందర్భ ంగా బుధవారం ఖమ్మం జిల్లా చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు గుండాల వీరేష్ గౌడ్ నాయకులు ఎండి సాదిక్ అలి రాంచరణ్ యువత నగర అధ్యక్షులు కొమ్ము విజేత ఆధ్వర్యంలో రాంచరణ్ జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈరోజు ఖమ్మం నగరంలో అన్నం సేవా ఫౌండేషన్ లో వృద్ధులకు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అలాగే స్థానిక వినోద థియేటర్లో రామ్ చరణ్ జన్మదిన కేక్ కట్ చేసి మెగా అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు చి విజయ్, కొల్లి ఉదయ్, కందుల సందీప్, అల్లు పాండు, కొల్లి అభినయ్, రాపోలు సాయి, తాటి ప్రదీప్, మల్లేపాక మహర్షి, అంబోజి వ తది తర మెగా అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక నామ

## -అరుదైన రికార్డు సృష్టించిన ఎంపీ నామ

## -పార్లమెంట్ కు 88.3 శాతం హాజరు

## -వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు సంధించిన నామ



ఖమ్మం, మార్చి 27 : సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు అరుదైన రికార్డు నెలకొల్పారు. 17వ లోక్ సభకు తెలంగాణ నుంచి అత్యధిక రోజులు హాజరైన ఎంపీల్లో నామ నాగేశ్వరావు టాప్ లో ఉన్నారు. మొత్తం 273 రోజులకుగాను 241 రోజులు (శాతం 88.3) ఆయన సభకు హాజరై.. వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు అడిగారు. నామా తర్వాత ఎక్కువ రోజులు హాజరైన వారిలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ఉన్నారు. ఈయన 240 రోజులు హాజరై.. 78 ప్రశ్నలు మాత్రమే అడిగారు. తెలంగాణ నుంచి అత్యధికంగా ప్రశ్నలు అడిగిన బీఆర్ఎస్ లోక్ సభ సభ్యుల్లో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఉన్నారు. ఆయన 194 రోజుల్లో 345 ప్రశ్నలు అడిగారు. తెలంగాణ ప్రాంత సమస్యలను ఖమ్మం జిల్లా ప్రజల ప్రజా ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పార్లమెంటులో గళం ఎత్తి దక్షిణాది రాష్ట్రాల నుంచి పార్లమెంటులో 88.3 % శాతం హాజరై తెలంగాణ, ఖమ్మం ప్రజల హక్కుల కోసం నిత్యం పోరాడి నెరవేర్చిన నేత నామ నాగేశ్వరావుకు అభినందనలు వెల్లువెత్తు తున్నాయి. పార్టీలకు అతీతంగా ఆదరించి, మళ్లీ ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించుకొని ఖమ్మం జిల్లా, తెలంగాణ ప్రయోజనాల కోసం మీ సేవలను పొందుతామని ప్రజలు అంటున్నారు. ఎంపీ పదవికి వన్నె తీసుకురావడమే కాదు తెలంగాణ రాష్ట్ర సాధన నాటి నుండి నేటి వరకు రాష్ట్రానికి, జిల్లాకు కేంద్రం నుండి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు కోసం పార్లమెంట్ లో రాష్ట్ర ప్రజల గొంతుకను వినిపించి ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవాన్ని మరింతగా పెంచిన నాయకుడు నామ నాగేశ్వరరావు అని ప్రశంసలు అందుకుం టున్నారు. ఎన్నో సమస్యల పై ఎన్నో బిల్లుల పై పార్లమెంట్ లో జరిగిన చర్చల్లో పాల్గొని హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అద్భుతంగా మాట్లాడిన నామను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ తో గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# జలమో రామచంద్రా.. ఎండుతున్న ఎల్లంపల్లి, ఖాళీ అయిన కడెం



సూర్య మేజర్ న్యూస్

అసలే దెబ్బతీసిన ఖరీఫ్.. మరో వైపు మరమ్మత్తుల్లో కడెం ప్రాజెక్టు.. ఇంకో వైపు ఎండి ఎడారిగా మారుతున్న ఎల్లంపల్లి.. వెరసి గోదారి తీర ప్రాంత రైతాంగం సాగునీరో రామచంద్రా అంటోంది.ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ఎండలకు ఎండి.. నీరంతా ఆవిరవుతుండటంతో గోదారి తీరమంతా రాళ్లు తేలి ఎడారిలా కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకు జలకళతో కళకళాలాడిన కడెం ప్రాజెక్ట్ మరమ్మత్తుల కోసం ఖాళీ కాగా.. దిగువకు నీళ్లొచ్చే దారి లేక నిర్మల్ జిల్లా కడెం మండలం నుండి మంచిర్యాల జిల్లా గూడెం వరకు గోదావరి తీరమంత ఇదిగోఇలా రాళ్లు తేలి కనిపిస్తోంది. ప్రస్తుతానికి గూడెం ఎత్తిపోతల ద్వారా మంచిర్యాల జిల్లా దండెపల్లి , లక్షెట్టిపేట మండలాల రైతాంగానికి నీళ్లందతున్నా.. ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ గణనీయంగా పడిపోతుండటంతో చివరి పంట వరకు సాగు నీళ్లు అందడం గగనంగా మారుతోంది. సాగునీళ్లే కాదు తాగునీళ్లకు కరువు ఛాయలను మోసుకొస్తోంది ఎల్లంపల్లి.ఇప్పటికే కడెం ప్రాజెక్ట్ సాగునీళ్లు ఇవ్వలేనంటూ చేతులెత్తేయడంతో దిగువ ప్రాంతం గోదావరిలో నీటి చుక్క కనిపించక.. నిర్మల్ %--% మంచిర్యాల జిల్లాల గోదావరి తీర ప్రాంతాల్లో భూగర్భజలాలు సైతం అడుగంటి తాగునీటి తిప్పలను సైతం మోసుకొచ్చింది. ఈ ఎఫెక్ట్ తో మార్చి మూడవ వారంలోనే మంచిర్యాల జిల్లా గోదావరి నది ఎండి ఎడారిగా మారి కనిపిస్తోంది. మంచిర్యాల జగిత్యాల జిల్లాలను విభజించే రాయపట్నం గోదావరి వద్ద రాళ్లు తేలి ఎడారిని తలపిస్తోంది. నాలుగేళ్లుగా 30 అడుగుల లోతు నీళ్లలో మునిగిన రెండవ వంతెన ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ భారీగా పడిపోవడంతో నీటిపై తేలి దర్శనమిస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే ఏప్రిల్, మే లో మంచిర్యాల జిల్లా గోదారి తీర ప్రాంతంలో తాగునీటికి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం పొంచి ఉందని తెలుస్తుంది.ఎల్లంపల్లి జలాశయం మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.70 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయం నీటి మట్టం 148 మీటర్లు కాగా ప్రస్తుతం 142.90 మీటర్లుగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి ఎత్తిపోతలు నిలిచిపోవడంతో ఇన్ ఫ్లో జీరోకు పడిపోయింది.

# ఏపీలో 396 తాబేళ్ల అక్రమ రవాణా.. ఇద్దరు అరెస్ట్

సూర్య మేజర్ న్యూస్



విశాఖపట్నంలో బతికున్న తాబేళ్లను అక్రమంగా తరలిస్తున్న వారిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు.డీఆర్ఐ అధికారులు విశాఖ రైల్వేస్టేషన్ లో నిఘా పెట్టి వన్యప్రాణులను గుర్తించారు. నిందితులైన ఇద్దరు ప్రయాణికులు షాలిమార్ స్టేషన్ నుంచి ప్రయాణిస్తున్నారు. విచారణలో వారి వద్ద 396 తాబేళ్లు ఉన్నట్లు తేలింది. ఇవి వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం నేరం. నిందితులను అదుపులోకి తీసుకొని విచారంగా, పలు కీలక విషయాలు బయటకు వచ్చాయి.వారి వద్ద అనేక రకాల తాబేళ్లు లభించాయి. 396 తాబేళ్లలో ఎన్నో రకాలు ఉండటం చూసి పోలీసులు షాక్ అయ్యారు. అయితే ఈ తాబేళ్లను పశ్చిమబెంగాల్ నుంచి తెప్పించి చెన్నైకి తరలించారు. బతికున్న తాబేళ్లను వెంటనే స్వాధీనం చేసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అధికారులకు అప్పగించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం ఇద్దరిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం అటవీ అధికారులకు అప్పగించారు.తాబేళ్లు ప్రపంచంలోని పురాతన సరీసృపాల సమూహాలలో ఒకటి. ఈ జీవులు 200 మిలియన్ సంవత్సరాల క్రితం డైనోసార్ల కాలం నాటివి. తాబేలు ఏం తింటుందనేది అది నివసించే వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. భూమిలో నివసించే తాబేళ్లు పండ్లు, గడ్డిని తింటాయి, అయితే సముద్రవాసులు ఆల్గే నుండి స్క్విడ్, జెల్లీ ఫిష్ వరకు ప్రతిదాన్ని తింటారు. కొన్ని తాబేళ్లు మాంసాహారులు , మరికొన్ని శాకాహారులు ఉంటాయి. మరికొన్ని సర్వభక్షకులు రెండింటిని ఆహారంగా తీసుకుంటాయి. ఇక తాబేళ్లలో 'అమ్నియోట్స్' లాంటి అవి గాలిని పీల్చుకుంటాయి. భూమిపై గుడ్లు పెడతాయి అయినప్పటికీ అనేక జాతులు నీటిలో లేదా చుట్టుపక్కల నివసిస్తాయి. ఇవి జీవ వైవిధ్యంలో కాపాడటంలో ముందు ఉంటాయి.